RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు          చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 17 పేజీలు: 08 మంగళవారం01 జులై2025

## బీజేపీ చీఫ్‌గా రామచందర్‌రావు



ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం సోమవారం నామినేషన్లు స్వీకరించగా రామచందర్‌రావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం ఇబ్రహీంపట్నం వేద కన్వెన్షన్‌లో జరిగే సమావేశంలో పార్టీ పరిశీలకులు ఆయన పేరును లాంఛనంగా ప్రకటించనున్నారు. ఈ పదవి కోసం ఒక దశలో ఎంపీ ఈటల రాజేందర్ పేరు బలంగా వినిపించినప్పటికీ, ఆరెస్సెస్ అండదండలు ఉన్న రామచందర్‌రావు పేరును బీజేపీ అధిష్ఠానం ఖరారు చేసింది. మరోవైపు, పార్టీ అధ్యక్ష ఎన్నికలో ఎవ్వరూ పాల్గొనకుండా పార్టీ అగ్రనేతలు జాగ్రత్తపడ్డారు. రామచందర్‌రావు మాత్రమే నామినేషన్ వేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో అధ్యక్ష పదవికి ఒక్కటే నామినేషన్ దాఖలైంది. గతంలో అనేకమార్లు హైదరాబాద్ నేతనే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి వరిస్తూ వస్తుండగా, తాజా నియామకంతో ఆ సంప్రదాయమే మళ్లీ రిపీట్ అయినట్టయింది.



## ఐదేళ్లలో లక్ష ఉద్యోగాలు

ప్రజా గొంతుక డెస్క్ రాజధాని అమరావతిలో ఏర్పాటుచేసే క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ దక్షిణాసియాలోనే మొదటిదని ఐటీ, విద్య, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఇందులో ఐదేళ్లలో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. 50కి పైగా యూనికార్న్‌లు అభివృద్ధి చేస్తామన్నారు. ఈ వ్యాలీ చంద్రబాబు సాంకేతిక విప్లవంలో సెకండ్ చాప్టర్‌గా పేర్కొన్నారు. సోమవారం విజయవాడలో క్వాంటమ్ వ్యాలీ వర్క్‌షాపలో ఆయన మాట్లాడారు. వచ్చే జనవరి 1న ప్రారంభించే ఈ క్వాంటమ్ వ్యాలీకి అనుబంధంగా.. ఆలోచనలను ఆవిష్కరణలుగా.. ఆవిష్కరణలను పరిశ్రమలుగా మార్చే ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇది ఒకరోజు కార్యక్రమం కాదని.. నిరంతర కొనసాగుతుందని.. దీనికి అమరావతి కేంద్ర బిందువుగా ఉంటుందని అన్నారు. క్యూబిక్ ఆర్కిటెక్చర్ నుంచి క్రయోఎలక్ట్రానిక్స్ వరకూ.. అల్గారిథం అభివృద్ధి నుంచి క్వాంటమ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. దేశంలో అత్యంత అభివృద్ధి చెందిన ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2 త్వరలోనే అమరావతిలో అందుబాటులోకి వస్తుందని, ఇది చాలా గర్వించదగ్గ విషయమని చెప్పారు.

## కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం:

ప్రజా గొంతుక డెస్క్ పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఇది భారాస, తెలంగాణ ప్రజల పోరాట విజయమన్నారు. తెలంగాణ జలాలపై ఏపీ చేస్తున్న కుట్రలకు ఇదో



చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిలిపివేసేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.

## 'బనకచర్ల'కు అనుమతులు నిరాకరించిన కేంద్రం

ప్రజా గొంతుక డెస్క్ బనకచర్లపై ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఒత్తిళ్ల మేరకు ప్రాజెక్టు అనుమతులపై వెనక్కి తగ్గిందిగోదావరి నదిపై నిర్మిస్తున్న బనకచర్లకు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు కోసం కోరిన పర్యావరణ అనుమతులను తిరస్కరించింది. దాంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పోరాటానికి ఫలితం లభించింది.



## చంద్రబాబు గ్రాఫ్ పడిపోయింది




ప్రజా గొంతుక డెస్క్ టీడీపీ ఎమ్మెల్యేలు దోపిడీ కార్యక్రమాల్లో మునిగిపోయారని నిన్నటి పొలిట్ బ్యూరో సమావేశానికి 56 మంది గైర్హాజరు అయ్యారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీ చేస్తూ, మద్యం కమిషన్లు దండుకుంటూ వారంతా బిజీగా ఉన్నారు. అబద్ధాలను నిజం చేయటానికి ఎల్లోమీడియా ద్వారా విషం చిమ్ముతున్నారు" అంటూ అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పేదల జోలికొస్తే ఊరుకునేది లేదు



ప్రజా గొంతుక డెస్క్ నగరంలో 'హైడ్రా' కూల్చివేతలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. పేదోళ్ల ఇండ్ల కూల్చివేతలపై మరోసారి మల్కాజ్గరి ఎంపీ ఈటల రాజేందర్ సర్కార్పై ధ్వజమెత్తారు30, 60 గజాల్లో ఇళ్లు కట్టుకుంటోడు ఉన్నోడా, లేనోడా మురు?ల్లారా అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి కళ్లు కనబడటం లేదా అంటూ ఫైర్ అయ్యారు. బంజారా హిల్స్ లో ఎకరా రూ.50 కోట్లు, రూ.60 కోట్లు, రూ.100 కోట్ల భూములను కాంగ్రెస్ నేతలు కబ్జా చేసి ఆక్రమించారని ఆరోపించారు. వాటిని రిజిస్టర్ చేయడానికి జీవో నెం.58,59 తీసుకొచ్చారు కద.. అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. పేదోళ్ల బతుకుల్లో మట్టి కొడితే ఏమోస్తుందని అన్నారు. రేవంత్ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటం ఆడుతోందని, వారి ఉసురు తప్పక తగులుతుందని పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం01 జులై2025

## పాపం..కన్న తల్లిపై కనికరం చూపని కసాయి కొడుకులు..

## తిండి పెట్టడం లేదని జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన తల్లి



ప్రజా గొంతుక ప్రతినిధి/జూన్ 30 (మల్దకల్)గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగుచూసింది. నలుగురు కొడుకులున్న ఓ తల్లి ఒంటరైనది ముగ్గురు తనయులు ఒక్కొక్కరు 39 గంటల భూమిని తల్లి నుండి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్నరు. ఆ తర్వాత ఆ తల్లికి ముద్ద అన్నం పెట్టడం మానేశారు. తల్లిని చూసుకోవాలని పెద్దలు పంచాయితీ చెప్పగా అన్నం పెట్టడం చేతకాదని ఒక్కొక్కరు 50 వేల రూపాయలు ఇస్తామన్నారు. కానీ తనకి పైసలు ఏమి వద్దు ఒక్క ముద్ద అన్నం పెడితే చాలు అని ఆ తల్లి వేడుకొంది. అయినా కుమారులు కనుకరించలేదు. చివరికి చిన్న కుమారుడు దగ్గరకు వెళ్లగా ఆయన సంవత్సరం పాటు తిండి పెట్టాడు కానీ ఉన్న ఆస్తిని ముగ్గురు కుమారులకు మాత్రమే చేయించింది చిన్న కుమారునికి చేయలేదు. కొంతకాలం కొంతకాలానికి చిన్న కుమారుడు కూడా ఆస్తి ముగ్గురు తినేటప్పుడు నేను కూడా ఎందుకు ఇప్పుడు తల్లిని చూడాలని ఆలోచనతో బయటికి పంపాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో అ కన్నతల్లి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు కన్న కొడుకుల తిండి పెట్టడం లేదని ఫిర్యాదు చేసింది. నా నుండి తీసుకున్న భూమిని తిరిగి నాకు రిజిస్ట్రేషన్ చేయించాలని వేడుకుంది.నేటి సమాజంలో బంధాలు, బంధుత్వాలు, విలువలకు కాలం చెల్లిపోయినట్టు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితులు, చోటుచేసుకుంటున్న ఘటనలు, దృశ్యాలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఆస్తి కోసం అన్నదమ్ములు, అక్కాచెల్లెల్లు అనే తేడా లేకుండా గొడవలకు పోవడం, చంపుకోవడం, తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేయడం లేదా ఒంటిరిని చేసి వెళ్లిపోవడం వంటి హృదయవిదారక దృశ్యాలు ప్రస్తుత సమాజంలో చాలానే వెలుగుచూశాయి. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు నాలుగు మెతుకులు పెట్టేందుకు పిల్లలకు మనసు రావడం లేదు. తిండి పెట్టడానికి వంతులు పెట్టుకుంటున్నారు. లేదంటే పేరెంట్స్‌ను ఇంట్లోంచి గెంటేసి మానవత్వాన్ని మంటగలుపుతున్నారు.

## సిపిఐ మండల.కార్యదర్శిగా


## సలిగంజి వీరస్వామి ఎన్నిక.



వలిగొండ జూన్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. కార్యదర్శిగా మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన సలిగంజి వీరస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం నరసాపురంలో జరిగిన 14వ మండల మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు జిల్లా నాయకులు యానాల దామోదర్ రెడ్డి బోడ సుదర్శన్ సత్యనారాయణ ఇమ్రాన్ ఎలగందుల అంజయ్య సమక్షంలో మండల.పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన కార్యదర్శిగా ఎన్నికైన సలిగంజి వీరస్వామి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించుకోవడానికి కృషి చేస్తానని మండలంలో ప్రధాన సమస్య అయిన సాగునీటి కోసం త్రాగునీటి కోసం ప్రత్యేకంగా కృషి చేస్తానని వాటిని సాధించవలసిన పెద్ద ఎత్తున ప్రజా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు ఈ మహాసభలో 23 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సహ కార్యదర్శిగా ఎల్లంకి మహేష్ ను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో బండి జంగమ్మ జిల్లా.మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి...

## ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 30నల్లగొండ జిల్లాలోని కొంతమంది మోసగాళ్లు రైతులు, అమాయక వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని అధిక వడ్డీ రాబడి హామీ ఇచ్చి మోసపురితంగా డబ్బు వసూలు చేస్తున్నారని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ వ్యక్తులు షేర్ మార్కెట్ రియల్ ఎస్టేట్ ఇలాంటి రంగాలలో పెట్టుబడులు పెడతామని చెప్పుకుంటారని బాధితుల నమ్మకాన్ని పొందడానికి ప్రారంభంలో చిన్న వడ్డీ మొత్తాలను చెల్లిస్తారన్నారు.తరువాత పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసిన తర్వాత వారు అదృశ్యమవుతారు లేదా డిఫాల్ట్ అవుతారని ఫలితంగా పెట్టుబడిదారులకు త్రివ ఆర్థిక నష్టం జరుగుతుందని ఆయన చెప్పారు.అధిక వడ్డీ హామీలతో పెట్టుబడి పెట్టవద్దని పెట్టుబడి పెట్టేముందు ఏదైనా వ్యక్తి లేదా సంస్థ యొక్క ఆర్థిక నేపథ్యం విశ్వాసనీయతను ధ్రువీకరించలన్నారు ప్రభుత్వ అనుమతి లేకుండా డబ్బు ఇచ్చే వ్యాపారాలను నిర్వచించడం నేరం అని తెలిపారు.రుణాలకు బదులుగా భూమిని లేదా ఆస్తిని అమ్మకపు పత్రాలు తీసుకోవడం కూడా చట్టపరంగా శిక్షార్షమైనదని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ హెచ్చరించారు. చట్టాన్ని రుద్దమైన ఫైనాన్స్ వ్యాపారులలో పాల్గొన్న ఎవరైనా కఠినమైన చట్టపరమైన చర్యలు ఎదుర్కొంటారని మీరు మోసాన్ని అనుమానించినట్లయితే లేదా ఎవరైనా ఇప్పటికే అలాంటి మోసాలకు గురైనట్లయితే వెంటనే సమీపంలోనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ ప్రజలకు తెలిపారు.జిల్లా పోలీసులు సైబర్ మరియు ఆర్థిక నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయిని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ కోరారు.



## ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేహం

### మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో ప్రహ్లాదన్న ఆధ్వర్యంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిధులతో స్థానిక నాయకులు విజయేందర్ రెడ్డి సమక్షంలో ప్రజలకు నీటి కొరత లేకుండా చేయడానికి బోరు వెపించడం జరిగింది.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి దేహంగా ప్రజా సంక్షేమం వైపు నిరంతరం పనిచేస్తూ ప్రజా అవసరాలు తీరుస్తుందని అన్నారు.రాబోయే కాలంలో ఏ స్థానిక ఎన్నికలు వచ్చినప్పటికీ ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆశీర్వదిస్తే గ్రామాల యొక్క అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని అన్నారు.ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ రామ్ రెడ్డి పల్లి గ్రామంలో నీటి కొరత ఉన్నందున చోరవ తీసుకొని బోరు శాంక్షన్ చేసినందుకు ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గ్రామం తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమ్మరి మోనాచారి,సందని బిచ్చన్న,మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్,వెంకటేష్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు మహేష్,రాతి కింది రాజు, శివకుమార్,బాయ్ కాడి వెంకటేష్, దామోదర్ రెడ్డి,ఈడిగీ అంజయ్య, శ్రీను,వినయ్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా అంగోత్ నగేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం విద్యార్థి సేన రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా ఉస్మానియా యూనివర్సిటీ లో పీజీ చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం తండా నివాసి అయిన అంగోత్ నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.వ్యవస్థపాక అధ్యక్షులు గా భూక్యా సంజీవ్ నాయక్ ప్రకటించడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్ కి ధన్యవాదములు.నా పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు సమర్ధవంతంగా న్యాయం చేస్తాను.అని చెప్పడం జరిగింది.విద్యార్థులు సమస్యలు పట్ల నిరంతరం కృషి చేస్తానని,తెలపడం జరిగింది.రాబోవు కాలంలో ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల హక్కులు కలరాస్తున్న విద్య సంస్థల పట్ల ప్రభుత్వ%శీ% చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కాలనీవాసుల సమస్యలు తీర్చండి.

### డిప్యూటీ తహసిల్దార్ గారికి వినతి పత్రం అందజేత.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 30: మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని ఎస్సీ వాడకు చెందిన శాఖమ్మ భర్త మల్లయ్య, శివంపేట డిప్యూటీ తహసిల్దార్ షఫియోద్దీన్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. విషయం ఏమనగా ఎస్సీ కాలనీలోని మురుగునీరు మొత్తం నిలుస్తున్నాయి. మురుగునీరు నిలువ అవడంతో దోమలు, దుర్వాసన, ఇంట్లో ఉండే చిన్న పిల్లలు, పెద్దవాళ్లు తరచు అనారోగ్య పాలవుతున్నారు. కావున మా యందు దయతలిచి మోరీ మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నాము. దీనితోపాటు చెత్త డాక్టర్ కూడా ఎస్సీ కాలనీలోకి రావడం లేదు. తామిచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఎస్సీ కాలనీవాసులు కోరుచున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానించిన ముదిరాజ్ నేతలు



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి గుమ్ముల స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి వాటిక శ్రీహరి ముదిరాజు ను సన్మానించిన కుత్బుల్లాపూర్ చింతల్ ముదిరాజ్ మహాసభ సభ్యులు పెంటయ్య ముదిరాజ్,గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్,రమేష్ ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,వెంకటేష్ ముదిరాజ్,చెన్నయ్య ముదిరాజ్,నరసింహ ముదిరాజ్,సూర్యనారాయణ తదితరులు పాలోన్నారు.

## క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని

## పెంపొందించుకోవాలి. డాక్టర్ జగదీష్ నాయుడు



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ బెల్లంపల్లి జూన్ 30 : క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని ప్రముఖ వైద్యులు జగదీష్ నాయుడు పేర్కొన్నారు బెల్లంపల్లిలోని శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో ఆదివారం రోజు మంచిర్యాల జిల్లా అండర్16, అండర్ 19 క్రికెట్ ఎంపిక పోటీలు జరిగాయి. ఈ ఎంపిక పోటీలను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీష్ నాయుడు క్రీడాకారులు ఆటలతో పాటు చదువులో కూడా ముందుండాలని కోరారు. జిల్లా నలుమూలల నుండి 100 మంది క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యారు. వీరికి ప్రముఖ న్యాయవాది నల్లుల సంగీత భోజన సదుపాయం కల్పించారు. న్యాయవాది సంగీత తో పాటు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి నర్సింగ్, అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ లు జాడి శేఖర్ గౌతమ్ ఒకేషనల్ ప్రిన్సిపాల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు నిర్మల్, ఆదిలాబాద్,ఆర్మూర్, నిజామాబాద్ బెల్లంపల్లి లో జరిగే టోర్నమెంటుల్లో పాల్గొంటారని జిల్లా కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు తెలిపారు. వీరికి బెల్లంపల్లిలో నాలుగు రోజులపాటు క్యాంపు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

## నాలానిర్మాణం,అప్రోచ్ రోడ్డు నిర్మాణంచేసి ట్రాఫిక్ తగ్గించాలి

## -బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో వివిధ విభాగాల అధికారులతో పర్యటించారు.ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందని, పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యే ను కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం, విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము,భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గతంలో 2020వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత పరిష్కరించవచ్చని అన్నారుఅనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ,ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లకంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గల్వ యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయి బాబు, నరసింహ రెడ్డి, పీసీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## వానాకాలం పంటలపై రైతులకు అవగాహన సదస్సు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జూన్ 30 :మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో వానాకాలం పంట పై సోమవారం రోజున రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సాపూర్ గంగామల్లు పాల్గొని వర్షాకాలం లో నారు మాడి లో తీసుకోవలసి మెళుకువల గురించి పంటల యాజమాన్యం పై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు తమ వివరాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓఎస్ వినీత భవాని, మౌనిక రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్లు...







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి, భూపతిపూర్ గ్రామాల్లో సోమవారం పలు సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులు పోసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీ ల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఇ,జిల్లా లైబ్రరీ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,కాంగ్రెస్ పార్టీ లీడర్లు దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు,కాల్లపల్లి జానీ,తీర్మాల్ రావు,వెంకటరమణ రావు,గుజ్జేటి వెంకన్న, ఎర్రం రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి,చిన్నయ్య మరియు ఎంపీడీవో, పలువురు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్ బ్యాగులు అందజేత.

### శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఖైరతాబాద్ ఆధ్వర్యంలో,

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, జూన్ 30: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతనపల్లి పలు గ్రామాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఖైరతాబాద్ శ్రీ అయ్యప్ప స్వామి సంఘం కొండా వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్స్, బ్యాగ్స్,అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం, ఉపాధ్యాయురాలు కవిత, గ్రామ తాజా మాజీ సర్పంచ్ దుర్గేష్, ఉప సర్పంచ్ నాగేశ్వరరావు,గ్రామ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భవాని, గ్రామ డ్వాక్రా మహిళా సంఘం అధ్యక్షురాలు లత, మధు యాదవ్, వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోవాలి



ప్రజా గొంతుక మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి స్వీకరించిన వినతులను సత్వరమే పరిష్కరించుటకుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించి, వారియొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ....



ప్రజావాణిలో ఇందిరమ్మ ఇండ్ల,రెవెన్యూ, భూ-భారతి, మున్సిపాలిటీలు, వివిధ రకాల ఫించన్లు, ల్యాండ్ అండ్ సర్వే,శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,జిల్లా కో-ఆపరేటివ్ శాఖ,కరెంట్ ఇతర శాఖల సంబందించి మొత్తం 97 ఆర్జీలను స్వీకరించామని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసి అందజేశామని సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పెండింగ్ లేకుండా తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణి నిర్వహణ ప్రధాన ఉద్దేశం ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడమేనని, తిరస్కరణకు గురైన దరఖాస్తులపై రిమార్కులు వ్రాయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ ప్రజావాణిలో ఆర్డిఓ హరిప్రియ,డిఇఓ విజయకుమారి,డియం సివిల్ సప్లయ్ అధికారి సుగుణబాయి, గృహనిర్మాణ శాఖ పిడి రమణ మూర్తి అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారుల ఘనం


ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంరామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి....



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం01 జులై2025





## నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొన్న

### ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్: 30
నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం శ్రీకళ ఫంక్షన్ హాల్ కోటమైసమ్మ గుడివద్దఅనుముల మండలం, చల్మారెడ్డిగూడెం గ్రామ వాస్తవ్యులు, రావుల రాము యాదవ్ -అనూష యొక్క చిన్నారులు చి"మణికంఠ, లలిత యాదవ్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహొత్సవంలో పాల్గొని చిన్నారులని ఆశీర్వదించి...అమ్మ ఫంక్షన్ హాల్, కోటమైసమ్మ గుడి పెద్దవూర మండలం నాయనివానికుంట వాస్తవ్యులు, నాగార్జునసాగర్ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నడ్డి బాలరాజ్ యాదవ్ -అంజలి చిన్నారులు చి"స్ఫూర్తి జయంత్ యాదవ్ ల నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో వారితోపాటు వెనిగండ్ల మాజీ సర్పంచ్ కట్టెబోయిన గోవర్ధన్,గొర్రెలకాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనువాస్ యాదవ్, మండల నాయకులు కట్టెబోయిన మల్లేష్ యాదవ్, వట్టే మహేష్ యాదవ్, కానిస్టేబుల్ కుంటిగొర్ల సంపత్ కుమార్, మీనాక్షి హెూటల్ పున్నయ్య యాదవ్, గంగుల అంజి యాదవ్, రావుల సైదులు, కుంటిగొర్ల నరేష్,మన్నెం కోటి, మేకల శివ యాదవ్, శేఖర్ గౌడ్, గంగుల లింగస్వామి, మోకారాల అనిల్, రావుల కోటి, గుడిపాటి రాజు, నరేష్,వెంకన్న గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.




## టీ స్టాల్ ని సందర్శించి టీ సేవించి శుభాకాంక్షలు తెలియజేసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 30నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణంలోని సాగర్ రోడ్డు లో శ్రీరాంపల్లి వాస్తవ్యులు యడవెల్లి గురువయ్య కొత్తగా ప్రారంభించిన టీ స్థాల్ "గురు చాయి వారి ప్రత్యేక ఆహ్వానమేరకు వారి టీ స్టాల్ ని సందర్శించి టీ సేవించి శుభాకాంక్షలు తెలియజేసి వినియోగదారులకు మంచి నాణ్యమైన, రుచికరమైన టీ అందజేసి వారి అభిమానాని చూరగోని వ్యాపారం బాగా వృద్ధి చెందాలని అభిలాషించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు




## మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 30 దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సిపిఎం నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభ ఉపన్యాసం చేసి ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దారదత్వం చేస్తుందని అన్నారు. రైతులకు మన చట్టాలు తీసుకొచ్చి దొడ్డిదారి నఅమలు చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చి కార్మికుల జీవితాలను నడిరోడ్డుకు తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులు ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానం అమలు చేయడానికి పూనుకుంటుందని దీనిని కార్మికులంతా వ్యతిరేకించాలని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని చూస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రాల్లో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలను కచ్చితంగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో, నిర్మాణంలో రాజకీయ జోక్యం నివారించి,లబ్ధిదారులకు ఇందులో చెల్లింపులు అవినీతి అక్రమంలో చోటు లేకుండా చూడాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులలో మతం మతతత్వం అనే క్లాసును, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, పార్టీ నిర్మాణం,పని పద్ధతులు,శాఖల నిర్మాణం అనే క్లాస్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పార్టీ సభ్యులకు క్లాస్ లను బోధించారు. క్లాసుల లో ప్రిన్సిపాల్ గా కొండేటి శ్రీను, మండల కార్యదర్శిలు అవుతా సైదయ్య, ద్రైద శ్రీను, కందుకూరి కోటేష్, దుబ్బారాం చంద్రయ్య, జటావత్ రవి నాయక్, కత్తి లింగారెడ్డి, ఎస్ కే బషీర్, నల్లబోతు సోమయ్య, కొప్పు వెంకన్న, వేములకొండ పుల్లయ్య, మల్లికంటి చంద్రశేఖర్, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్, యశోద, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

## కబ్జా నుంచి గ్రామ కంఠం భూమిని కాపాడండి

### ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు



యాదాద్రి భువనగిరి జూన్ 30 ప్రజా గొంతుక ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లాలోని.కబ్జా కోరుల నుంచి గ్రామ కంఠం భూమిని కాపాడాలని సుంకరి కృష్ణ స్వామి కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో భూదాన్ పోచంపల్లి మండలం కప్రాయిపల్లి గ్రామంలో గ్రామ కంఠం భూమిని ఆక్రమణకు గురి చేశారని పేర్కొన్నారు. , ఇట్టి విషయం మండల ,డివిజన్ ,జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినందుకు మాలల పై కక్ష కట్టి కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. భూమి విషయమై మండల, జిల్లా స్థాయి అధికారులకు పలు మార్లు ఫిర్యాదు మేరకు ఎట్టకేలకు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్వే చేయించి గ్రామ కంఠం భూమి గా నిర్ధారించారని, గ్రామ రెవెన్యూ సదస్సులో ప్రకటించినట్లు వివరించారు. పలుమార్లు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టి పట్టనట్లు గా వ్యవహరించడం తీరు చూస్తే కబ్జా దారులకు వత్తాసు పలుకు తున్నట్లు గా ఉంది అన్నారు. ఎస్సీ ల ఇళ్లకు సమీపంలో ఉన్న గ్రామ కంఠం లో కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరారు. గ్రామంలో ఎక్కడ లేని స్థలం లేని కారణంగా కమ్యూనిటీ హాల్ నిర్మించడం కొరకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన మాల కులస్తులపై దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు.నమోదు చేయాలని డిమాండ్ చేశారు




## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### 8600 రూపాయలు అందజేత గల్లీ బాయ్స్ యూత్

భువనగిరి జూన్ 30 ప్రజా గొంతుక ప్రతినిధికి.యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట మండలం నీర్నెముల గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నీర్నెముల గ్రామంలో ఆటో డ్రైవర్ గా పనిచేసిన నోముల రవి వర్మ ( యాదయ్య) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 8600/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నోముల గణేష్, నోముల కళ్యాణ్, నోముల నవీన్ , చిప్పలపల్లి మధు, నోముల సాయి, నోముల అరుణ్, నోముల బన్నీ, ముత్యాల గణేష్, చిప్పలపల్లి రాజు, నోముల నిఖిల్, ముత్యాల చరణ్, నోముల అజయ్, జోగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం ను స్థాపించి.ఎన్నో అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ. దుర్వాసన వస్తున్న.. కుళ్ళిపోయిన..ముక్కలు ముక్కలు అయిన శవాలను సైతం కుటుంబీకులు కూడా చేయలేని పనిని ఆ దంపతులు తమ స్వహస్తాలతో తీసి బాధ్యతగల పౌరుడిగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ.మతిస్థిమితం కోల్పోయి రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళుతూ ఎన్నో ప్రమాదాలకు లోనవుతున్న అభాగ్యులను వారి అనాధ ఆశ్రమంలో కంటికి రెప్పలా కన్న తల్లిదండ్రుల కన్నా ఎక్కువగాచూసుకుంటూ. గాయపడిన మూగజీవాలను సైతం కాపాడుతూ.వందలకొద్ది పాములను పట్టుకొని అడవిలోకి వదిలివేస్తూ..ఎక్కడ ప్రమాదం జరిగిన క్షణాలలోనే క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఉచితంగా ఆసుపత్రికి తరలిస్తూ.నిత్యం ప్రజల మధ్య ఉంటూ అనాధల పాలిట అభాగ్యుల పాలిట దేవుడైన. డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిని ఎల్లవేళలా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో వర్ధిల్ల చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.మీ శ్రేయోభిలాషియర్రగుంట లక్ష్మి రమేష్ మాజీ 21 వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ.


# యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన...






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంయాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో యాదవ సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మరణించిన మేకలు గొర్రెలకు నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున 8 లక్షల 70 వేల రూపాయల పరిహారం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు విపత్కర సమయంలో ఆదుకునేందుకు పరిహారం త్వరగా మంజూరు చేసిన కలెక్టర్ కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. యాదవ కుర్మా గౌడ మున్నూరు కాపు సోదరులకు కమ్యూనిటీ బోనాల నిర్మాణానికి అవసరమైన నిధులను నియోజకవర్గ నిధుల నుంచి కేటాయిస్తామని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో నూతనంగా ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ధర్మారం మండల ప్రజల ఆశీర్వాదంతో నేడు క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అర్హులైన నిరుపేదలకు సొంతింటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మేడారం గ్రామంలో లూజ్ వైర్ బిగింపు వంటి వివిధ విద్యుత్ శాఖ పరిధిలో 14 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను కోటి 30 లక్షల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. పేదలకు రేషన్ కార్డు సరఫరా ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రత్యేక చర్య తీసుకుంటామని అన్నారు. దేశంలో మరెక్కడా 18 నెలల కాలంలో ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేసామని, పేదలకు రేషన్ కార్డుల, సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని , రైతు రుణమాఫీ జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 15 రోజుల క్రితం చామనపల్లి గ్రామంలో 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో , 20 రోజుల క్రితం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో 100 గొర్రెలు అనారోగ్యంతో మరణించగా మంత్రి సంబంధిత పాడి రైతులను ఓదార్చి ప్రభుత్వం తరపున ఆదుకుంటామని హామీ ఇచ్చారని , మంత్రి ఆదేశాల మేరకు చామనపల్లి గ్రామంలో 9 మంది లబ్ధిదారులకు 3.64 లక్షల రూపాయల, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు 5.1 లక్షల పరిహారం నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చామనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఒక పేద కుటుంబం ఇండ్లు కాలి పోయిన సంఘటన మంత్రి దృష్టికి రాగా వెంటనే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మారం మండలంలో 600 మాది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. నంది మేడారం గ్రామంలో లూజ్ విద్యుత్ వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు , ఇంటి పైన హ్యాంగింగ్ విద్యుత్ తొలగింపు వంటి అభివృద్ధి పనులను 14 లక్షల రూపాయలతో చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## సెల్ఫీ వీడియోతో వ్యక్తి ఆత్మహత్యయత్నం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 30: మెదక్ జిల్లా శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన పానగారి సుధాకర్ పురుగుల సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. రెండు నెలల క్రితం మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేయడంతో ఫోక్సో కేసులో నిందితుడిగా ఉన్న సుధాకర్ కేసు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో శిక్ష పడుతుందన్న భయంతో నర్సాపూర్ శివారులో గడ్డి మందు తాగుతూ స్నేహితులకు సెల్ఫీ వీడియోను పంపించాడు. స్నేహితుడు 100కు డయల్ కాల్ చేసి చెప్పాడు. లొకేషన్ ఆధారంగా పోలీసులు వెళ్లి అతడిని చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ కేసు పై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## కందుకూర్ రైతులకు జొన్నల బ్యాగ్స్ పంపిణీ

మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్, సిహెచ్.యాదయ్య
జాతీయ ఆహార భద్రత మిషన్ జొన్నల బ్యాగులోను రైతులకు అందజేసిన నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో..మహేశ్వరం మార్కెట్ కమిటీ కార్యాలయము దగ్గర కందుకూరు మండల రైతులకు జొన్నలు బ్యాగ్స్ 4 కిలోల కిట్స్ అధిక నాణ్యత గల, జన్యుపరంగా స్వచ్ఛమైన విత్తనాలు,ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఏడిఏ ఎం. సుధారాణి కందుకూరు మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య ఏఈఓ శ్రీహరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శివగల యాదయ్య, వెంకట్ రెడ్డి, అల్లే బిక్షపతి, ప్రశాంత్ కుమార్, సురేందర్, జావిద్, యుగేందర్ గౌడ్, పుష్ప దర్శన్, తదితరులు పాల్గొన్నారు




## బీఆర్ఎస్ పార్టీ నేత గువ్వల బాలరాజు జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా జరిపిన అభిమానులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

నాగర్ కర్నూల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అచ్చంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డా. గువ్వల బాలరాజు పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు సేవా కార్యక్రమాలతో ప్రత్యేకంగా జరుపుకున్నారు. ప్రజల సమస్యలపై ఎల్లప్పుడూ చొరవ చూపే బాలరాజుకు గౌరవంగా, ఆయన సోదరుడు మధునాగుల మహేందర్ ఆధ్వర్యంలో అచ్చంపేట కనకల మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అచ్చంపేట అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బస్తాలు, పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లు అందజేసి, వృద్ధాశ్రమంలో భోజన సేవతో పాటు వయోవృద్ధులకు దుస్తులు అందించారు.బాలరాజు పుట్టినరోజును సేవా కార్యక్రమాల ద్వారా పండుగలా నిర్వహించిన అభిమానులకు స్థానికంగా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, ఖాజా, గంటల సురేష్, రంగాపూర్ వెంకటయ్య, సర్పంచ్ శివ, బుద్దుల మల్లయ్య, యువనాయకులు రాకేష్ వర్మ, శివ, అంజి, వెంకటేష్, జిమ్ రాజు, కిట్టు పటేల్, అంజి, రేణు యాదవ్, అంజి యాదవ్ కర్ణాకర్, చందు, ఈశ్వరయ్య, మల్లేష్, రవి, జూనీ, నాగరాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాశిపురం గ్రామం నుండి అలంపూర్ వరకు రోడ్డు వేయాలని.

-జిల్లా కలెక్టర్ బి య%శీ%.సంతోష్ కుమార్ కి వినతి పత్రం అందజేసిన,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 30 (ప్రజా గొంతుక):

జిల్లాఅధ్యక్షుడురామాంజనేయులు,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే, అల్లంపూర్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడురామాంజనేయులు మాట్లాడుతూ..కాశిపురం గ్రామం నుండి అలంపూర్ వరకు అదేవిధంగా కాశిపురం నుండి డి జి వి ఫ్యాక్టరీ వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని రాక పోకలకు చాల ఇబ్బంది కరంగా ప్రమాదకరంగా ఉందని ప్రజలు వైద్యం కోసం అంటే మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని బడి పిల్లలకు చాలా ఇబ్బందిగా ఉందని ముఖ్యంగా వృద్దులు, గుండే సంబంధిత వ్యాధులు ఉన్నవారు మధ్యలో చని పోతున్నారు. గర్భిణి స్త్రీలు మధ్యలో ప్రయణంలోనే ప్రసవం అతున్నారు. అదేవిధం అనేక ప్రమాధాలకు గురైతున్నారు.అత్యవసర సమయంలో (ఎమర్జెన్సీ) అంబులెన్సులు వచ్చిన. సరైన టైంకి హాస్పిటల్ కు చేరలేక మధ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. కాబట్టి వెంటనే కాశిపురం రోడ్డు ను వేయాలని కోరారు.







## పదవి విరమణ సన్మాన మహోత్సవంలో..
## పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్పేట్ జిల్లా ఉన్నత పాఠశాలల్లో బస్సు వెంకట నారాయణ రెడ్డి పదవి విరమణ
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బడంగ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బస్సు వెంకట నారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేపడుతున్న నారాయణ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నానుడి ఉండేది అటువంటి బాలలను రేపటి తరాలకు ఆదర్శప్రాయంగా ఉండేందుకు వారికి విద్యా బుద్దులతో పాటు క్రమ శిక్షణ నేర్పడంలో అందరి కన్నా ఉపాధ్యాయులుగా పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్, సంగీత, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమం ద్వారా
## ప్రజా సమస్యల సత్వర పరిష్కారం...

ప్రజావాణికి 67 దరఖాస్తుల స్వీకరణ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 30 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 67 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ్ రావులతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు.వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఒలంపియాడ్ లో
## గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




జాతీయస్థాయిలో గత మార్చిలో ఎస్ ఈ ఎమ్ ఎస్ ఒలంపియాడ్" వారు నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్, సోషల్ విభాగముల యందు చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచారు.సోషల్ స్టడీస్ విభాగంలో 5వ తరగతి కి చెందిన ఆర్ నాగ సాయి రిత్విక్ రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారు మరియు 4 వ తరగతి కి చెందిన ఎం అక్షర ద్వితీయ ర్యాంకు సాధించారు. సైన్స్ విభాగంలో 7వ తరగతి చెందిన సీఎచ్ రిత్విక స్టేట్ 4వ ర్యాంక్, గణితం విభాగంలో 7వ తరగతి చెందిన వి ఆరవ్ స్టేట్3వ ర్యాంక్ పొందారు ఈ విద్యార్థులకు 28..06.2024 శనివారం రోజున హైదరాబాద్, బాగ్ లింగంపల్లి లో గల సుందరయ్య విజ్ఞాన భవనం యందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యుల చేతుల మీదుగా బహుమతులు మరియు నగదు పారితోషికం అందించబడింది. కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు కె.వి ప్రదీప్ హాజరైనారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు విద్యార్థుల ప్రతిభను అభినందిచారు. పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం సంతోషదాయకమని తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కొనియాడారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## 12 సెల్ ఫోన్ల రికవరీ....
## బాధితులకు అందజేత...

ప్రజాగొంతుక (పాపన్నపేట జూన్ 30)

ఇటీవల పోగొట్టుకున్న 12 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఎవరైనా సెల్ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్ స్టేషన్లో సంప్రదించాల్సిందిగా ఆయన సూచించారు. ఇప్పటివరకు 283 సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అయితే సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ద్వారా వీటిని రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఆయన వెల్లడించారు. కాగా పాపన్నపేట ఎస్సై రికవరీ పై ప్రత్యేక దృష్టి సారించి పోగొట్టుకున్న సెల్ఫోన్లను పెద్ద ఎత్తున రికవరీ చేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## పదవీవిరమణపొందిన మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న కోమటిరెడ్డి నరసింహారెడ్డి నీ సన్మానించడం జరిగింది.సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,మాజీ సిపిఎం పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్,దండ అరుణ్ కుమార్ లు పాల్గొనడం జరిగింది.



## శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగాగడపాలిరామగుండం పోలీస్ కమీషనర్అంబర్కిషోర్ఝా

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల జిల్లా సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం01 జులై2025

# ప్రైవేట్ స్కూల్ యజమాని పై కఠిన చర్యలు తీసుకోండి...

,-తక్షణమే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 30 (ప్రజా గొంతుక ):




విద్యార్థి సంఘాల నాయకుల పైకి దాడికి ప్రేరేపించిన స్కూల్ యజమాని పై జిల్లా కలెక్టర్ కి ఈరోజు ప్రజావాణిలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..ఈనెల జూన్ 27న శుక్రవారం నాడు పి వై ఎల్ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు దానయ్య మరియు కార్యదర్శి హరీష్ గాంధీ చౌక్ లో ఉన్నప్రైవేటు హైస్కూల్లో బుక్కులు ఉన్నాయి అనే సమాచారంతో వెళ్లి అక్కడ బుక్కులు అమ్ముతా ఉంటే పట్టించి ఎంఈఓ కు సమాచారం అందించారు. ఎంఈఓకు సమాచారం అందిన పిదపా తక్షణమే ముందుగా ఈ స్కూలుకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్కూలు యజమాని వచ్చారు. తరువాత ఎంఈఓ వచ్చారు అని దానయ్య తెలిపారు. అటు పిమ్మట తక్షణమే మధుసూదన్ రెడ్డి స్కూల్లో బస్సు లకు డ్రైవర్ లుగా పనిచేస్తున్న వారిని పిలిపించి విద్యార్థి సంఘాల నాయకుల పైకి దుర్భాషలాడుతూ దాడి చేసే విధంగా ప్రేరేపించడం దుర్మార్గం.తక్షణమే అక్కడ జరిగిన గొడవలో ఎంక్వయిరీ చేసి ఎవరెవరు అక్కడికి వచ్చారో మరియు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి స్కూల్ యజమాని, వారి డ్రైవర్స్ దేనికోసం ఆక్కడికి వచ్చారు.. రౌడీయిజం చేయడానికి వచ్చారా..?మీ డ్రైవర్స్ నీవు అక్కడ ఉండాల్సిన సమయంలో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ దగ్గరికి ఎందుకు వచ్చారు..?నువ్వు విద్యాసంస్థలు నడుపుతున్నావా లేకుంటే గుండాయిజం చేయడానికి విద్యాసంస్థలలో పనిచేస్తున్న వారిని ప్రేరేపిస్తున్నావా? అని అన్నారు.బుక్కుల పేరుతో, దుస్తుల పేరుతో టై బెల్టుల పేరుతో వేల రూపాయలు దోచుకుంటూ కోట్లు సంపాదించి ఇవాళ రౌడీయిజంను ప్రేరేపిస్తున్నావా నీ స్కూల్లో..పేద తల్లిదండ్రుల దగ్గర డబ్బుల దోపిడి చేస్తూ నర్సరీ నుంచి టెన్త్ వరకు ఒక్కొక్క విద్యార్థికి 50 నుంచి 60 వేలు తీసుకుంటూ భారీ దోపిడీ చేస్తున్నావ్ అయినా సిగ్గు లేదు నీకు అని అన్నారు.నీ స్కూల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేస్తున్నావా..? విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఫ్రీగా సీట్లు ఇస్తున్నావా..? నీ స్కూల్లో ఉన్న అంతమందికీ కరెక్ట్ గా లెట్రిన్స్ ఉందా...బాత్రూమ్స్ ఉన్నాయా..? ఫైర్ సేఫ్టీ ఉందా..?రూల్ 15 సెక్షన్ 4 %ఔ%) ప్రకారం నీవు తీసుకుంటున్న ఫీజులో 50% టీచింగ్, నాన్ టీచింగ్, సిబ్బంది జీతాలకు చెల్లిస్తున్నావా..?ప్రైవేట్ పుస్తకాలను అమ్మకూడదని గవర్నమెంట్ విద్యా విధానం చెప్తా ఉంటే నడిరోడ్డులో పట్టపగలే దోపిడి.దోపిడీ చేయడమే కాకుండా విద్యార్థి సంఘాల నాయకులకు పైకు దాడి చేయడానికి ప్రేరేపిస్తావా..? అని అన్నారు.త్వరలోనే నీస్కూల్లో ఏమేమి దోపిడీ జరుగుతుందో, నీవు ఏమేమి చేస్తున్నావో అన్ని బయటకు వస్తాయి అని అన్నారు.తక్షణమే ఆ స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని కలెక్టర్ గారికి విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.జిల్లా కేంద్రంలోని టెక్నో కరికులం హైస్కూల్లో పట్టుబడ్డ బుక్కులను కూడా ఎంఈఓ గారితో సీజ్ చేయించాం అక్కడ కూడా ఏ సమస్య రాలేదు..అదేవిధంగా మల్దకల్ ప్రైవేట్ స్కూల్లో బుక్కులు పట్టుపడితే అక్కడ కూడా సీజ్ చేయించాం అక్కడ ఏ సమస్య రాలేదు.మరి ఐజా మండల కేంద్రంలో స్కూల్లో బుక్కులను సీజ్ చేయగానే ఎందుకు ఇంత రాదాంతం చేస్తున్నారో..మరి దీని వెనక ఎవరెవ రున్నారో ఏందీ అనేది త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయి. ఇందులో నిష్పక్షపాతంగా విద్యార్థి సంఘం నాయకుల పైకి దాడికి ప్రేరేపించినా వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశాం లేని పక్షంలో త్వరలో పెద్ద ఎత్తున కూడా ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బిఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, ఏఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, నడిగడ్డ పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు చాంద్ పాషా, తిరుమలేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## మూలవాసులైన ఆదివాసులను ఏజెన్సీ నుంచి వెళ్ళ కొట్టే జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కొత్తగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 49 వలన 339 ఏజెన్సీ గ్రామాలు కనుమరుగవుతున్నాయని అడవికి మూలవాసులైన ఆదివాసులను కనుమరుగు చేసే జీవో నెంబర్ 49 రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు.కొత్తగూడెం రైటర్ బస్తి లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు జరిగిన భద్రాచలం కొత్తగూడెం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా నాయకులు ముసలి సతీష్ అధ్యక్షత వహించగా గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా అడవిని నమ్ముకుని ఆదివాసీలో జీవనం కొనసాగిస్తూ అడవిలోనే బ్రతుకుతున్నారు.అడవిలోని పండ్లు ఫలాలు తిని బ్రతుకుతున్నారు.వారి జీవనం వారి ఆర్థిక స%శీ%స్కృతి సాంప్రదాయాలు కొనసాగించుకుంటున్నారు. అడవిలోని జంతువులతో మమేకమై జీవిస్తున్నారు.అడవికి ఎలాంటి హాని తలపెట్టకుండా అడవి ఆధారంగా బ్రతుకుతున్న ఆదివాసీల కాల క్రింద ఉన్న ఖనిజ సంపాదపై కన్నేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబర్ 40 పేరుతో కొత్త జీవోను తీసుకొచ్చి 339 గ్రామాలను ఆక్రమించుకోవడం,ఖాళీ చేపించడం కోసం కార్పొరేట్,దోపిడిదారులకు ఖనిజ సంపదను తాకట్టు పెట్టడం కోసం ఈ కొత్త జీవోలు తీసుకొస్తున్నారని వారన్నారు. జీవో నెంబర్ 49 వలన 33 జిల్లాల్లో ఉన్న 3 జిల్లాలు కొమరం భీమ్,ములుగు,భద్రాద్రి కొత్తగూడెం మూడు జిల్లాలు కనుమరుగయ్యే పరిస్థితి ఉందని 19 నియోజకవర్గాల్లో 10 నియోజకవర్గాలు ఇక ఉండవని వారు అన్నారు.పట్టణాల్లో చెరువులు,మైదనభూములు, సంపదను కొల్లగొట్టిన కార్పొరేట్ ,దోపిడి శక్తులు ఇప్పుడు రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్ ప్రాంతాలలో సంపద దోచుకోవడానికి మూలవాసులైన ఆదివాసీలను ఎల్లగొట్టడం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా లు, ఆదాని,అంబానీల కోసం తీసుకొచ్చిన ఈ జీవో నెంబర్ 49 రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి,సీతక్కలు వ్యతిరేకించకపోవడంలో వారి యొక్క అంతర్యం ఏమిటో తెలియజేయాలని వారుప్రశ్నించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 49 ని రద్దు చేయాలని అడవికి మూలవాసులైన ఆదివాసులను అక్కడే ఉంచాలని వారికి కావలసిన కనీస సౌకర్యాలను నెలకొల్పాలని వారి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని వాటిని దెబ్బతీసే విధంగా ఆలోచన చేయవద్దని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ కొత్తగూడెం డివిజన్ నాయకులు వెంకటమ్మ, సంధ్య మంకెన వెంకటేశ్వర్లు వల్లోజ రమేష్,ఇఫ్టు నాయకులు ఎన్ సంజీవ్ , మోత్కూరి మల్లికార్జునరావు,శరత్, అలిముద్దీన్,మహిళా సంఘ%శీ% నాయకులు నాగమణి,రాజమ్మ,నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ కార్మికులకు పెండింగ్లో ఉన్నవేతనాలువెంటనేవిడుదలచేయాలి

సీఐటీయు డిమాండ్ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 30 (ప్రజా గొంతుక ):




జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహ కార్మికులకు విడుదలైన మూడు నెలల వేతనాలు వెంటనే వారి ఖాతాలలో జమ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ్ డిమాండ్ చేసారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా వేతనాల విడుదలకు కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. మూడు నెలలకు సంబంధించిన వేతనాలు జిల్లా సంక్షేమ కార్యాలయానికి వచ్చినప్పటికీ ఇంకా కార్మికుల ఖాతాలో జమ చేయలేదని అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖకు ఏ అధికారి పూర్తి బాధ్యతలు తీసుకోకపోవడంతో వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారనిఅన్నారు.అందువల్ల కార్మికుల వేతనాలకు సంబంధించిన ఫైల్ ను పెండింగ్లో పెట్టారని అన్నారు. కార్మికులు గత ఎనిమిది నెలలుగా వేతనాలు రాక ఇంటి అద్దెలు చెల్లించలేక, కుటుంబ పోషణ బరువై తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఎస్సీ సంక్షేమ శాఖకు పూర్తిస్థాయిలో అధికారులను నియమించి కార్మికులకు సంబంధించిన వేతనాలు వారి ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఎస్సీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేసి కార్మికులపై అదనపు పని భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా కళాశాల వసతి గృహాలలో డేలివైస్ క్యాటరింగ్ పద్ధతుల్లో కార్మికులు అతి తక్కువ వేతనాలకు పని చేస్తున్నారని తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ ఖాళీ పోస్టులను భర్తీ చేసే నియామక ప్రక్రియలో కళాశాల వసతి గృహ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలను చెల్లించి కార్మికుల ఖాతాలలో పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా జమ చేసే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆనంద రాజు జిల్లా ఉపాధ్యక్షులు శశికళ కమిటీ సభ్యులు హైమావతి రామేశ్వరమ్మ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్లు

1. ఎస్సీ సంక్షేమ శాఖకు పూర్తిస్థాయిలో అధికారిని నియమించి మూడు నెలల వేతనాలు కార్మికుల ఖాతాలో జమ చేయాలి.
2. వచ్చే నోటిఫికేషన్ లో కళాశాల వసతి గృహ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.
3. బీసీ సంక్షేమ శాఖ వసతి గృహ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 8 నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి.

ధన్యవాదాలతోజి
ఉప్పేర్ నరసింహ సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జోగులాంబ గద్వాల

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# చెన్నూర్ నియోజకవర్గం లో ఇసుక దందా గురించి వివేక్ వెంకటస్వామి జవాబు చెప్పాలి డాక్టర్ రాజా రమేష్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా సోమవారం చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ కోటపల్లి మండలంలో విపరీతమైన ఇసుక దందా జరుగుతుందని దానికి కారణం వివేక్ వెంకటస్వామి వారి నాయకులు కాదా అని ప్రశ్నించారు.హైవేపై ఆగి ఉన్న లారీలను చూపెడుతూ, ఇసుక కుప్పల దగ్గర, జెసిబిల దగ్గరకు వెళ్ళి ఈరోజు నాయకులతో, కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఇసుక దందా లేదు అని చెబుతూ వందల నుండి వేల సంఖ్యలో ఇసుక లారీలు నడుపుతున్నది ఎవరు అని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ గారిపై అనేక ఆరోపణలు చేసింది మీరు, మీ ఛానల్ కాదా అని ప్రశ్నించారు? మరి ఇప్పుడు జరుగుతున్నటువంటి అక్రమ ఇసుక దందాకు మీరే కారణమని అని ఒప్పుకుంటారా అని అన్నారు.బియ్యం దందా చేయట్లేదని చెప్పుకుంటూనే విపరితమైన బియం దందా చేస్తుంది మీ నాయకులు కాదా అని ప్రశ్నించారు.మీ క్యాంపు ఆఫీసు లో నాయకులు బియం దందా గురించి గొడవపడిన మాట వాస్తవం కాదా అని, మీ యొక్క పిఏ ఇసుక దందా చేస్తున్నాడని జైపూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మరి చెప్పిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. ప్రజలు మీకు ఓటేసి గెలిపించింది మీరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని, ప్రజలకు మంచి చేస్తారని తప్ప సోషల్ మీడియా వేదికపై పోస్టులు పెట్టిన సోషల్ మీడియా వారియర్స్ ని ఇబ్బందులకు గురిచేస్తూ వారిపై కేసులు పెట్టడానికి కాదని, ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడిన ప్రతి నాయకునిపై మీ యొక్క గుండాలతో ఇష్టానుసారంగా మాట్లాడించడానికి కాదని, మీ యొక్క రౌడీషీటర్ లు ఈ రోజు తెల్ల చొక్కా వేసుకొని నాయకులుగా చలామణి అవుతూ ఇష్టానుసారంగా మాట్లాడుతానంటే కుదరదని ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని అని అన్నారు. వ్యక్తుల చేత బెదిరింపులకు గురి చేయడానికి మీకు అధికారమియ్యలేదని గుర్తు చేశారు. ఏ మండలంలో ఏ నాయకుడు ఏమేం మాట్లాడుతున్నాడు ఏ భాష వాడుతున్నాడో వాళ్ళ గత పరిస్థితి ఏంటిదో ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా తెలుసన్నారు. మీరు మాట్లాడేవి వింటున్నాం కదా అని ఇంకా అలాగే మాట్లాడుతానంటే కచ్చితంగా ప్రతి మాటకి మీరు సమాధానం చెప్పే రోజు దగ్గర్లోనే ఉంటుందని, ఎవరిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఖచ్చితంగా మీకు వడ్డీతో సహా భవిష్యత్తులో చెల్లిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా వివేక్ వెంకటస్వామి మీరు చెన్నూర్ నియోజక ప్రజలకు మంచి చేయాలని ఆలోచిస్తూ మీ నాయకులని అభివృద్ధిపై శ్రద్ధ పెట్టమని చెప్పి ముందుకు తీసుకెళ్లండి అని చెప్పారు.చివరిగా మీరు ఇసుక దందా ను ఆపండి లేదంటే మీ మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతే తిరుపతి, మాజీ వైస్ ఛైర్మన్ నవాజుద్దీన్, సాంబ గౌడ్,ఎర్రవెల్లి మహేష్, మెడ సురేష్, వెంకటరాజం, చారి, బడికేల సంపత్,నాయిని సతీష్, విద్యాసాగర్, నాయబ్, మహిళా నాయకురాలు భారతి తదితరులు పాల్గొన్నారు



# మాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించబడింది. భూమి పూజ అనంతరం లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామస్థులలో ఉత్సాహాన్ని కలిగించింది. ప్రభుత్వ పథకాల ద్వారా హక్కుదారులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న చర్యలను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిటిగోరి రాజయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుద్దటి రాజు, వంశీ యువసేన మండల ఉపాధ్యక్షులు పురం సురేష్, శివ, ప్రశాంత్, రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూరాలడ్యాం నుండి 14గేట్లు ద్వారా లక్ష 56వేల క్యూసెక్ ల నీరు దిగువకు విడుదల...

-కృష్ణ నది తీర ప్రాంత గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, జిల్లా ఎస్పీ శ్రీ.టి. శ్రీనివాస రావు,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 30 (ప్రజా గొంతుక):



నదీతీర గ్రామలలో, పర్యాటక ప్రదేశాలలో పోలీస్ శాఖను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ గద్వాల కర్ణాటక రాష్ట్రంలో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న అధిక వర్షాల కారణంగా పై నుండి కృష్ణ నదికి భారీగా వరద వస్తున్నందున జిల్లా లోని నది తీరా గ్రామల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ సిబ్బందినీ నది తీరా ప్రాంతంలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా ఎస్పీ శ్రీ..టి..శ్రీనివాస రావు ఐపీఎస్ గారు తెలిపారు. నేడు జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిజూరాల డ్యాం నుండి లక్ష 56 వేల క్యూ సెక్ ల వరద వస్తున్నందున పోలీస్ శాఖ పరంగా చేపట్టవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు.ఎగువ ప్రాంతం కర్ణాటక రాష్ట్రం లో భారీ వర్షాలు కురుస్తునందున కృష్ణ నది ఉదృతంగా ప్రవహిస్తుంది అని,

నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు వాగులు నదులు ఉదృతిని అంచనా వేస్తూ నది తీరా వ్యవసాయ పొలాలలో అన్న రైతులను, గొర్రెలు , పశువుల కాపరులను అప్రమత్తం చేయాలనీ అన్నారు. అలాగే నది తీరానికి మరింత దగ్గర ఉన్న ఉన్న గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని, నది ప్రవహక ప్రాంతాలలో ప్రధాన పుష్కర ఘాట్లు అయిన బీచూపల్లి, జూరాల డ్యా%శీ% ఘాట్, గుంది మల్ల లోని పుష్కర ఘాట్ లలో పర్యాటకులు నదిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డు లు/ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. బ్లూ కోల్ట్స్ సిబ్బందితో 24 గంటలు నది తీరా గ్రామాల్లో గస్తీ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఎస్పీ గారు అదేశించారు.పోలీస్ అధికారులు నది తీరా గ్రామాల మాజీ సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు వరద ఉధృతి గురించి అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్దంగా వుండాలని సూచించారు. ఆనందం ను విషాదం చేసుకోవద్దు సెలవు రోజులలో, సాధారణ రోజులలో జిల్లా లోని జూరాల డ్యాం, బిచూపల్లి వంటి పర్యాటక ప్రదేశాలకు వచ్చే వారు వరదల సమయం లో చాలా అప్రమత్తంగా ఉండాలని, అక్కడి పోలీస్ వారి సూచనలను తప్పకుండా పాటించాలని, సెల్ఫీ ల మోజులో పడి, అజాగ్రత్తగా వెళ్లి సంతోషంగా ఉండే తమ కుటుంబాలను విషాదం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఈ విషయంలో అజాగ్రత్తగా ఉండొద్దని ఎస్పీ గారు సూచించారు.నది తీరా గ్రామల ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తిన డయల్ 100 కి కాల్ చేయాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూ, జిల్లా ప్రజల సంక్షేమం లో కూడా పోలీస్ అధికారులు ఎల్లపుడూ ముందు వరసలో ఉంటారని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది.



# మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వలిగొండ రోడ్డు ఎస్ఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న కోమటిరెడ్డి నరసింహారెడ్డి నీ ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహాగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ గౌడ్,ఆంధ్రజ్యోతి విలేకరి రాఘవరెడ్డి, సీతారామచంద్రస్వామి దేవాలయం ధర్మకర్త వర్కాల శిరీష రవి గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,సిపిఎం నాయకులు ఉష్కాల శ్రీనివాస్ గౌడ్,ప్రముఖ వ్యాపారవేత్త మంగయ్య ప్రాతికేయలు సతీష్,9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్ తూర్పునూరు రవి గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో గాయపడ్డ కార్మికులను పరామర్శించిన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల సోమవారం హైదరాబాద్ సబర్బ్‌లోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన రియాక్షన్ బ్లాస్ట్ లో గాయపడ్డ కార్మికులను తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహయ్యతో కలిసి పరామర్శించారు.ప్రణమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు ఈ ఘటనపై తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి పూర్తి నివేదిక కోరారు కార్మికుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత అనే ఉద్దేశంతో, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారుకార్మికుల హక్కులను పరిరక్షించడమే మా బాధ్యత. బాధితుల కుటుంబాలకు అన్ని విధాలుగా సాయం అందేలా చూస్తాం,అని మంత్రి స్పష్టం చేశారు.



# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలికి ఘనసత్కారం

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

డబల్యు. ఎల్ రేగుబల్లి గ్రామంలోని సీఎస్ఐ ఎయిడెడ్ పాఠశాలలో గత 23 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పదవి విరమణ చేసిన శోభకుమారి ని రేగుబల్లి గ్రామస్తులు సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామ యువత ఆమెకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. అదేవిధంగా ఆమె సేవలను కొనియాడుతూ, శోభకుమారి.... ఆమె విద్యా బోధన ద్వారా విద్యార్థులకు నైతిక విలువలతో పాటుగా ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పిస్తూ ఎందరో విద్యార్థులను ఉన్నతమైన మార్గాలలో నడిపించిన ఘనత ఆమె సొంతం అని పలువురు వక్తలు ఆమెను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రేగుబల్లి గ్రామస్తులతో పాటుగా జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ పాఠశాల ల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొని శోభకుమారిని అభినందించారు.



# అతి త్వరలోనే మంచిర్యాల బస్టాండ్ ను అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

మంచిర్యాల సోమవారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బస్ డిపోను పరిశీలించి మాట్లాడుతూ అతిత్వరలోనే బస్టాండ్ ను అభివృద్ధి చేస్తానని సంబంధిత అధికారులకు హామీ ఇచ్చినారు అనంతరం వారు ఎమ్మెల్యే ను శాలువతో సన్మానించినారుఈకార్యక్రమంలో బస్ డిపో అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం01 జులై2025

# నిరుపేదలకి నిత్యవసర సరుకులు పంపిణీ.

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్



తిరుమలాయపాలెం మండలం లోని (సీబీఎఫ్) చేగువేర భూపతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో. సోమవారం నిరుపేద కుటుంబాలకు. నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా. ఫౌండేషన్ చైర్మన్ జి చంద్ర శేఖర్ మాట్లాడుతు.. మండల పరిధిలోని. సుబ్లేడు, కొక్కిరేణి, పిండిప్రోల్ గ్రామలకు చెందిన 12 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.. ఈ సమాజం లో ఎందరో నిరుపేదలు ఒకపూట భోజనం చేయలేని పరిస్థితిలో. ఉన్నారు అని. ఆకలితో అలమటించి చాలామంది చనిపోతున్నారు అని. అలాంటి వారికి అండగా ఉండడం కోసమే. ఈ సి బి ఎఫ్ ఫౌండేషన్ స్థాపించడం జరిగింది అన్నారు. ఈ ఫౌండేషన్2019 లో మొదలు పెట్టి. ఆనాటి నుంచి ఈనాటి వరకు రెండు తెలుగు రాష్ట లో 680 నుండీ 700 మందికి పైగా పేద వృదులకు.అనాథలకు. వితంతువూలకు.నిత్యవసర సరుకులు పంపిణీని చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు. ఫౌండేషన్ ద్వారా. తన వంతు గా నిరుపేద కుటుంబాలకు నేరుగా వారి ఇంటికి వెళ్లి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పేద వృద్దులకు అండగా ఉండడం కోసం త్వరలో . వృద్ధాశ్రమం ఏర్పాటు చేస్తున్నాం అని ఈ సందర్భం గా అయన వెల్లడించారు. ఈ. నిత్యవసర సరుకులు రెండు నెలలకి సరిపడా 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, టీ పొడి, కారం,ఉప్పు, గోధుమపిండి , ఇంకా రకరకాల వస్తువులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు,ఈకార్యక్రమంలో. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ చావా వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి, మరియు కళాశాల ఉపాధ్యాయులు, మౌలాలి నారాయణ, పరుశురాం, భద్రం లలిత, శ్రీలత, మరియు ఫౌండేషన్ బృందం, గంట భీమయ్య, సుధాకర్, కొమ్ము రమేష్, అజిత, హరితశ్రీ, రాధిక,మల్లయ్య, సందీప్,గంట రవికుమార్. తదితరులు పాల్గొన్నారు,


# జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

జల్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా యంజాల దేవేందర్ మాదిగ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్ పల్లి మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం జలపల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల్ ఇంచార్జ్ బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. జల్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు :: యంజాల దేవేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు :: జామ బాలకృష్ణ మాదిగ,ప్రధాన కార్యదర్శి :: యంజాల రోహిత్ మాదిగ కార్యదర్శి :: గద్దల సంజయ్ మాదిగ,అధికార ప్రతినిధి: మాదిగ కోశాధికారి: దోర్నాల గణేష్ మాదిగ ఆర్గనైజర్ . ఏంజెల సన్నీ మాదిగ దోర్నాల వంశీ మాదిగ ఏంజాల రవి మాదిగ యాంచాల వెంకటేష్ మాదిసలహాదారుడు: గద్దల రవీందర్ మాదిగ గుడ్డల మహేందర్ మాదిగ కంచ మహేందర్ మాదిగ గుండ్రపల్లి దానయ్య మాదిగ యాంజల జనార్దన్ మాదిగ రామ్చరణ్ నరసింహ మాదిగ యాంజల రామారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు



# ఏజెన్సీ ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

....ఐటిడిఏ పిఓ రాహుల్ ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం :

ఏజెన్సీలోని ఆదివాసి ప్రజలు ఉచితంగా నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఉచిత నేత్ర చికిత్స సేవలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏజెన్సీ ప్రజల కొరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మారుతి నర్సింగ్ లైన్స్ క్లబ్ భద్రాచలం పుష్పగిరి కంటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఐటిడిఏ పి ఓ రాహుల్ ప్రారంభించి ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏజెన్సీలోని మారుమూల ఆదివాసులకు ఎంతో ఉపయోగకరమని ఏజెన్సీలో అనేక రకాల వ్యాధులతో ఆదివాసి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడానికి ముందుకు వచ్చిన వారిని అభినందిస్తూ మరిన్ని సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం శిబిరం నిర్వహించిన డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ.. ఐటీడీఏ భద్రాచలం వారి సహాయ సహకారాలతో నిర్వహించగలిగామని ఈ శిబిరంలో 219 మందికి కంటి చూపు తక్కువ ఉన్నవారిని పరీక్షించి 142 మందికి ఆపరేషన్ కొరకు నిర్ధారించామని తెలిపారు 40 మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చైతన్య డిప్యూటీ డిఎంహెచ్ఓ, వై సూర్యనారాయణ జగదీష్ లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, నక్క వెంకన్న యాదవ్, ఎం. సిద్ధార్థ రెడ్డి, యుగంధర్, రాము, పుష్పగిరి కంటి ఆసుపత్రి ప్రతినిధులు, మారుతి కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి డీఈఓ పై చర్యలు తీసుకోవాలి తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాసు

ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



వనపర్తి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలలు విధివిధానాలు పాటించకపోవడంపై తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు ఈరోజు స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ (ఐఏఎస్)ని కలిశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాసు మాట్లాడుతూ:%–%వనపర్తి జిల్లా డీఈఓ విద్యాశాఖ నిబంధనలను పాటించకపోతున్నారన్నారు.ముఖ్యంగా పాఠశాల ముందు స్థలంలో టెక్నో టాలెంట్ గ్రామర్ అనే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను నిర్మాణం పూర్తికాని భవనంలో చదివిస్తుండటంతో పాటు,ఖరీదైన పుస్తకాలు అమ్మించడం కొనసాగుతోందని ఆరోపించారు.ఈ అంశాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా డీఈఓ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.సమావేశంలో డైరెక్టర్ స్పందిస్తూ %–% పూర్తి సమాచారం జిల్లా కలెక్టర్ నుంచి పొందిన తరువాత,తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీ పేట్ రమేష్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బెస్త యాదగిరి,రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి ఉద్యోగ విరమణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల పురపాలక సంఘం కార్యాలయం కమిషనర్ కోమటిరెడ్డి నరసింహా రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంవలిగొండ రోడ్డు ఎస్,ఎం,రెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేయడం జరిగినది ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రాజు పాల్గొన్నారు.కమిషనర్ కె,నరసింహా రెడ్డి చౌటుప్పల్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించారు. వారు అందించిన సేవలను కొనియాడారు.




# ఒక్క లక్ష రూపాయలు విలువగల షెడ్డును విద్యార్థుల కొరకు నిర్మాణం...

–ప్రభుత్వ జూనియర్ కళాశాల కో.. ఎడ్యుకేషన్ గద్వాల,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 30 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా లో కేబీఎస్ బ్యాంక్ గద్వాల వారి ఆధ్వర్యంలో , సెంట్రల్ సోషల్ రెస్పాన్సిబిలిటీ యాక్టివిటీ ద్వారా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపు ఒక లక్ష రూపాయలు విలువగల షెడ్డును విద్యార్థుల కొరకు నిర్మించడం జరిగింది. ఇట్టి షెడ్డులో తరగతులు నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి సహాయ సహకారాలు అందించిన బ్యాంక్ మేనేజర్ గారైన చామర్తి సుధాకర్, అదేవిధంగా మొహమ్మద్ రఫీ బిజినెస్ మార్కెటింగ్ మేనేజర్ ఇందుకు సహాయ సహకారాలు అందించారు. అందుకు కళాశాల ప్రిన్సిపాల్జి.వీరన్న ,అధ్యాపకులు, విద్యార్థులు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా వీరికి సన్మానించడం జరిగింది.ఇట్లు కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ కి మద్దతు ఇవ్వండి

ఎండి జాంగీర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




సోమవారం రోజున చౌటుప్పల్ మండల జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి ఎండి జాంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల సాధన కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.చౌటుప్పల మండలంలో నీ 26 గ్రామపంచాయతీ లు 26 గ్రామాలలో లోని ప్రతి వార్డులో ప్రజలను కలిసి ఇంటింటి సర్వే ద్వారా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం డివిజన్ మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ప్రజా సమస్యల పరిష్కారం కొరకై పోరాడాలని అన్నారు.అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు వృద్ధాప్య, వితంతు,ఒంటరి మహిళ పెన్షన్లు మహిళలకు 2500 ఇవ్వకపోవడం వలన ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారని అన్నారు అంతే కాకుండా చౌటుప్పల్ మండలం కేంద్రం పేరు గొప్ప ఊరు దిబ్బలి అన్న చందంగా ఉందని మౌలిక వసతుల కల్పనలో పాలకవర్గాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు,గత సాధారణ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా శివన్న గూడెం రిజర్వాయర్ నిర్మాణం,నత్త నడకన నడుస్తుందని ఆ ప్రాజెక్టును నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలని నారాయణపురం చౌటుప్పల మండలాలకు నీరు అందించాలని వారన్నారు చౌటుప్పల మండల కేంద్రంలో , 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, తొందరగా పూర్తి పూర్తిచేసి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించాలని వారు అన్నారు రానున్న రోజుల్లో మండలంలో ప్రతి సమస్యను గుర్తించి వాటి సాధన కోసం జరిగే ప్రజా పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మండల కార్యదర్శి గంగాదేవి సైదులు గడ్డం వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొజ్జ బాలయ్య తడక మోహన్ చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ కొండే శ్రీశైలం చేన్నబోయిన వెంకటేశం జక్కిడి దేవేందర్ రెడ్డి చెరుకు లక్ష్మమ్మ ఏ సంజీవ సీనియర్ నాయకులు జక్కిడి రాంరెడ్డి శాఖా కార్యదర్శులు రత్నం శ్రీకాంత్ జక్కిడి రమణారెడ్డి బాలగోని బాలరాజు కొంతం శ్రీనివాస్ రెడ్డి గుండ్ల మహేష్ బి నరేష్ ఇ టబోయిన శేఖర్ నేరేడు మహేష్ జక్కిరెడ్డి బాల్ రెడ్డి యాట బాలరాజు కస్తూరి లింగస్వామి కృష్ణారెడ్డి అంజయ్య తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# భద్రతా ప్రమాణాలు గాలికి వదిలేసిన సిగాచి యాజమాన్యం,

–యాజమాన్యం నిర్లక్ష్యం మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన. –మృతులకు కోటి రూపాయల పరిహారం, ఉద్యోగం కల్పించాలి –ప్రతి పరిశ్రమను నిరంతరం తనిఖీ చేయాలి. –తూతు మంత్రంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు –గాయపడ్డ వారికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలి. –పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. –అధికారులతో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్,ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 30,









పటాన్చెరు నియోజకవర్గం పాశ మైలారం సిగాచి యాజమాన్యం నిర్లక్ష్యం. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారుల తూతూ మంత్రంగా చేపట్టే తనిఖీల మూలంగానే సిగాచి పరిశ్రమ ఘటన చోటు చేసుకుందని. రియాక్టర్ పేలి 20 మందికి గాయాలు కాగా 10 మంది మరణించినట్టు సమాచారం, పేలుడులో మరణించిన ప్రతి కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు 50 లక్షల రూపాయల నష్టపరిహారం అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. పటాన్చెరు నియోజకవర్గ పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం రియాక్టర్ పేలుడు జరిగిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే జిఎంఆర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డిఐజి ఇక్బాల్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకాజ్ తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పరిశ్రమ నడిపిస్తున్న సిగాచి యాజమాన్యం ఎప్పుడు కూడా కార్మికుల భద్రత కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇదే పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో మృతి చెందారని తెలిపారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన పరిశ్రమల తనిఖీల విభాగం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల భద్రతను గాలికి వదిలేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ప్రమాద సంఘటన జరిగినప్పటికిని యాజమాన్యం గుణపాఠం నేర్చుకోకుండా తిరిగి భద్రతా ప్రమాణాలు పాటించకుండా పరిశ్రమలు నడిపిస్తూ కార్మికుల పాలిట యమపాశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి.. ఘటనకు కారకులైన యాజమాన్యం, నిర్లక్ష్యం వహించిన పరిశ్రమ విభాగం అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



# వేసవి కాలం పోయి వర్షాకాలం వచ్చినా ప్రజల దాహార్తి తీర్చలేని రేవంత్ సర్కార్

చెరువుల సుందరీకరణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమల్గూడ గ్రామంలో చెరువు అభివృద్ధి పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఈ చెరువు సుందరీకరణకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్టు తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ట్యాంకులు కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన ప్రారంభోత్సవానికి నోచుకోని ట్యాంకులు వేసవికాలం పోయి వర్షాకాలం వచ్చినా ట్యాంకులు ప్రారంభించారు ప్రజలకు మంచినీళ్లు అందించారు ఇకనైనా ట్యాంకులు ప్రారంభోత్సవం చేసి ప్రజల దాహార్తి తీర్చాలని రేవంత్ సర్కార్కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భద్ర ముని రోహిణి రమేష్, టేకుల భాస్కర్ రెడ్డి, పొన్న జంగయ్య, భాస్కర్, కే అశోక్, కీసరి భాస్కర్ రెడ్డి, కరీం, గడ్డం వెంకటరెడ్డి,మర్రి నరసింహారెడ్డి, మర్రి జగన్మోహన్ రెడ్డి, అంకం కుమార్ గౌడ్, కోటగిరి జంగయ్య, పన్నాల కృష్ణారెడ్డి, నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.




# జీవితాన్నే విద్యా సేవకు అంకితం చేసిన దంపతులకు ఘన వీడ్కోలు.

ఉద్యోగ విరమణ కార్యక్రమంలో బి.వెంకటనారాయణ రెడ్డి దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే సబితా.ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.వెంకటనారాయణ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి,వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణకంటి అర్జున్,పెద్దబావి ఆనంద్ రెడ్డి,పెద్దబావి శ్రీనివాసరెడ్డి,బోయపల్లి శేఖర్ రెడ్డి,భీమిడి జంగారెడ్డి,నరేందర్ రెడ్డి,మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కరాటే మాస్టర్ రమేష్ మృతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:30









నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నాగార్జునసాగర్ శివం హెూటల్ వద్ద ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో హాలియా కు చెందిన కరాటే మాస్టర్ రమేష్ మృతి చెందారు ఆయన అసిస్టెంట్ కు తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారని నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై ముత్తయ్య తెలిపారు

# జ్ఞానేశ్వర్ కు ఘన వీడ్కోలు సత్కారంలో భాగమైన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ పదవి వీడ్కోలు సభ సామ యాదిరెడ్డి గార్డెన్‌లో అట్టహాసంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే,మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,జ్ఞానేశ్వర్ దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి,జ్ఞాపికను బహూకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్ఞానేశ్వర్ పరిపాలనలో మున్సిపల్ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన ప్రత్యేకమైన దృష్టిని పెట్టారు”అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి,దిండు భూపేష్ గౌడ్,అరకల భూపాల్ రెడ్డి,మేకల రవీందర్ రెడ్డి,సిద్దాల లావణ్య బీరప్ప,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,విజయ్,మదారి రమేష్,రాజ్ కుమార్,పల్లె జంగయ్య,సునీత బాలరాజ్,సుర్విలత,వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 14 అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 30

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు ఈనెల 29వ తేదీన నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో పి వెంకట సాయి ఎస్కే నజీబ్ ,ఆర్ నిఖిలేష్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పిఈటి జై కిరణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులు జేఎన్ వి స్టేడియం హనుమకొండలో జూలై నెల 6, 7 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హై స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లలిత ,సిస్టర్ క్లారా, పి ఇ టి జై కిరణ్ కుమార్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.



# బీసీలలో చైతన్యంరావాలి

గట్టు మొగలయ్య రుద్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్,నరసింహా గౌడ్,తదితర బహుజన నాయకులు తీన్మార్ మల్లన్న రాసిన శాసనమండలిలో ప్రజా గొంతుక మరియు బీసీలకు పెనుముప్పు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు పుస్తక ఆవిష్కరణ సందర్భంగా చౌటుప్పల్ కు చెందిన రుద్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గట్టు మొగలయ్య పాల్గొన్నారు. బీసీ యువతా చదువు,ఉద్యోగం,రాజకీయం దారి మళ్లించే కుట్రను అర్థం చేసుకోవాలి,మల్లన్న రాసిన ప్రతి వాక్యం నీలో వికారం రేపుతుంది బీసీలకు రాజకీయ విద్యా గ్రంథం లాంటిది. ఈ పుస్తకం, ఎవరిని ఎక్కడ ఎదురు చూడాలో, ఏ ముట్టడి ఎక్కడ చేయాలో,బీసీ సామాజిక న్యాయం కోసం బహుజన బలం సమీకరించాలనుకునే ప్రతి యువకుడు,ప్రతి విద్యార్థి,ప్రతి గృహిణి ఈ పుస్తకాన్ని చదవి బీసీలలో చైతన్యం రావాలని కోరడం జరిగింది.



# మల్లక్కపేట గురుకులంలో విద్యార్థిని ఉరివేసుకునిఆత్మహత్య

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల జూన్ 30 :

హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని (మలకపేట)సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పేటపదవ తరగతి విద్యార్థిని ఏకు శ్రీవాణి ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం టిఫిన్ సమయంలో శ్రీవాణి వాష్ రూమ్ కు వెళ్ళి చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం. ప్రస్తుతం విద్యార్థిని మృతదేహాన్ని పరకాల సివిల్ హాస్పిటల్ లోని మార్చురికి తరలించడం జరిగింది. ఘటనకు సంబంధించి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో పరకాల తాసిల్దార్ తోట విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు కోఆర్డినేటర్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల సమక్షంలో స్థానిక సీఐ క్రాంతి కుమార్ విచారణ జరుపుతున్నారు. ప్రస్తుతం మీడియాతో పాటు ఎవరిని పాఠశాల లోపలికి లోపలికి అనుమతించక పోవడం గమనార్హం. పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం01 జులై2025

# అర్హులైన వారందరికీ సంక్షేమఫలాలు అందుతాయి

ఎంపీ రఘురాం రెడ్డి ములకలపల్లి మండలంలో ఎంపి రఘురాం రెడ్డి,ఎమ్మెల్యే జారే పర్యటన

ప్రజా గొంతుక జూన్ 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలో పలు గ్రామపంచాయతీ లలో పర్యటించారు.ఈ సందర్భంగా రెండు కోట్ల అరవైఎనిమిది లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులైన సీసీ రోడ్లు,గ్రామపంచాయతీ భవనాలు,బీటీ రోడ్లు అంగన్వాడీ భవనాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపలు చేశారు.ములకలపల్లి రైతువేదిక నందు క్రిస్టియన్ మైనారిటీ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లు లబ్ధిదారులకు అందించారు అదేవిధంగా కళ్యాణలక్ష్మి షాదీముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను బాధితులకు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు గాడి తిరుపతిరెడ్డి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈర్ల రామ్మోహన్ రావు.నాగళ్ళ వెంకటేశ్వరరావు బాల అప్పారావు వల్లెపు.మహేష్ కౌలూరి ప్రసాద్ గుంపుల రవితేజ గంటా రాము మడకం శ్రీను కొప్పుల రాంబాబు సెనగపాటి రవి సురభి రాజేష్ కారం సుధీర్ పాలకుర్తి సుమిత్.మిర్యాల అవినాష్ పాలకుర్తి రవి.మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి, మెరుగైన విద్యను అందించాలి

డిఇఓ రమేష్ కుమార్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను కొనసాగించి, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు.సోమవారం పెద్ద కొత్తపల్లి మండలంలోని వావిళ్లభావి, బాచారం ప్రాథమిక పాఠశాలలు, కల్వకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రికార్డులను డిఇఓ పరిశీలించారు.తరగతి గదిలో విద్యార్థుల విద్యా సామర్థ్యాలను, పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు విద్యార్థుల విద్యా స్థాయికి అనుగుణంగా బోధనా పద్ధతులను కొనసాగించాలని, ప్రతి విద్యార్థి విభిన్నంగా నేర్చుకుంటాడు.కాబట్టి ఉపాధ్యాయులు వారి అవసరాలకు తగినట్లుగా బోధనా పద్ధతులను కొనసాగించి, విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఓ సూచించారు.విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, ఉపాధ్యాయులు విధిగా పాఠశాలలకు సమయం పాటించాలని ఆయన సూచించారు.పాఠశాలలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని డిఇఓ ఈ సందర్భంగా హెచ్చరించారు. డిఇఓ వెంట జిల్లా బాలిక విద్యా కోఆర్డినేటర్ శోభారాణి, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ మానపాడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిసిన గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు జి జగదీశ్వర్ రెడ్డి ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు శాలువా బొకేతో సత్కరించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ నల్గొండ జిల్లాతో పాటు రాష్ట్రంలో పార్టీ బలోపేతం చేయాలని సూచించారు

# ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలకు ఇండ్ల కల సాకారం చేస్తున్నారని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి జూన్ 30)మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో కోర్వి పల్లి గ్రామం,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కోరివిపల్లి తండా లో తండా ప్రజల అరధ్య ధ్యేవం సేవాలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, మెదక్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. రైతు పొలాలలో నాట్లు వేసే కూలీలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నారు ఎప్పుడు పోశారు, విత్తనాలు ఎక్కడ కొన్నారు, వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులను సుదీర్ఘంగా వివరించారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు అందిస్తున్నామని ఎటువంటి కొరత లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. లంబాడి గిరిజనులు సంత్ సేవాలాల్ ఆరాధ్య దైవంగా పూజిస్తారని వారి ఆశీస్సులు ఎప్పుడూ గిరిజనులపై ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# వర్షాలకోసం రామకోటి రామరాజు దంపతులు అభిశేకాలు

ప్రజా గొంతుక గజ్వేల్రాష్టంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, ప్రతి రైతు ఆనందంగా ఉండాలని కోరుతూ గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సోమవారం నాడు మహాశివునికి పంచామృత అభిషేకాలు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వర్షాలు సమృద్ధిగా కురవాలని మహా శివుణ్ణి వేడుకున్నామని తెలిపారు. సరైన సమయంలో పంటలు పండితే వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ. అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా అస్థవ్యస్థంగా మారుతుందన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి.




ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది జూన్ 30)బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ అధికారులకు ఆదేశించారు. ఆపరేషన్ ముస్కాన్-11 కార్యక్రమంలో భాగంగా సోమవారం వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ సమావేశం అయ్యారు.
ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ తప్పిపోయిన పిల్లలను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించి, సమస్యను పరిష్కరించడం వంటి లక్ష్యంతో కలిగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ఈ ప్రత్యేక బృందాలు దాడులు నిర్వహించాలని, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక బృందాలు పట్టుబడిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ అందించి, అనాథలుగా ఉంటే వారిని కేర్‌హోమ్‌కు తరలించే ప్రక్రియను దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే 100 లేదా 1098కు డయల్ చేయాలని, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా అదనపు ఎస్పీ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ ప్రతి ఏటా జూలై 1 నుంచి 31వ తేదీ వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేశారని తెలిపారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు, హొటల్స్, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా %ణజొా% .హైమావతి మరియు మెదక్ రాదో రమాదేవి మరియు సురేష్ బాబు %ణూూ% చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి .ఉప్పలయ్య మరియు తూప్రాన్ డివిజన్ రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి జ్ఞానజ్యోతి మరియు %ణజూూ% కరుణ మరియు లేబర్ డిపార్ట్మెంట్ నుండి సత్యంధ్ర ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రేణుక చౌదరికి ఘన స్వాగతం పలికిన జువాజీ ఆనందరావు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి కి ఘన స్వాగతం పలికిన జవ్వాజి ఆనందరావుమాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేయుచున్న సందర్భంగా సూర్యాపేట హొటల్ 7 వద్దకు వెళ్లి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన జవాజి ఆనందరావు మరియు వారి మిత్రబృందం మరియు రేణుక చౌదరి ముఖ్య అనుచరులు.

## అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్,ఆయుర్వేదిక్ క్లినిక్ లను మూసివేయాలి..




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం  పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ ఆయుర్వేదిక్ క్లినిక్ లపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ దాసరి వేణుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్రెంకల సురేష్, కొంటు సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ మాట్లాడుతూ,, జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అనుమతులు లేని ప్రైవేట్ హాస్పిటల్స్ ఆయుర్వేదిక్ క్లినిక్ లతోపాటు ల్యాబ్ లో ఇష్టానుసారంగా ప్రజలను దోచుకుంటున్నారని సీజనల్ వ్యాధులు సమీపుస్తుండడంతో  చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా అవసరం లేని టెస్టులు కూడా చేయించుకోవాలని హాస్పిటల్లో ఒత్తిడి చేయడం ద్వారా ప్రజలు తీవ్ర ఆర్థిక దోపిడీకి గురవుతున్న అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు రామగుండం, మంథని ప్రాంతాలలో సంబంధిత అధికారుల నిరంతర పర్యవేక్షణ లేక అడ్డు అదుపు లేకుండా అర్హత లేని వారితో వ్యాధి నిర్ధారణ పరీక్షల సెంటర్లు ఏర్పాటు చేసి అనవసర టెస్టులు రాసి తీవ్రస్థాయిలో ఆర్థిక దోపిడీలు ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలు చేస్తున్నాయన్నారు ఏవైనా సమస్యలు తలెత్తితే తాత్కాలికంగా అధికారులు తనిఖీలు చేయడం నోటీసులు ఇవ్వడం తప్ప వారి పైన కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే సమస్యలు పునరావృతం అవుతున్నాయి అని వారు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. వీటితో పాటు మెడికల్ షాపుల యాజమాన్యాలతో ప్రైవేట్ హాస్పిటల్స్ అందరూ కూడా ఒక సిండికేట్ లాగా ఏర్పడి జనరిక్ మందులు కాకుండా ఆంటీ బయోటిక్ అధిక మోతాదు మందులను రిఫర్ చేస్తూ ప్రజలను తీవ్ర ఆర్థిక దోపిడీ చేస్తున్నారని తెలిపారు కాబట్టి వెంటనే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్ ఆయుర్వేదిక్ క్లినిక్ లో పాటు మెడికల్ షాపుల పైన తనిఖీలు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఈ సందర్భంగా వారు అదనపు కలెక్టర్ కి తెలపడం జరిగింది. దీనిపై స్పందించిన వారు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని పూర్తి స్థాయిలో అనుమతి లేని హాస్పిటల్స్ మెడికల్ షాపులు ఆయుర్వేదిక్ క్లినిక్లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవి రాథోడ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మండలం, కొత్త తండా గ్రామానికి చెందిన భూక్యా రవి రాథోడ్ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా నియమితులయ్యారు,ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానము చేయడం జరిగింది. ఈ సమావేశంలో రవి రాథోడ్  మాట్లాడుతూ సేవాలాల్ సేనలో గత రెండు సంవత్సరాల నుండి తనకిచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవిని ఇచ్చినప్పుడు తన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ,ఎక్కడ బంజారా బిడ్డలకు సమస్య వచ్చిన వారి పక్షాన నిలబడి పోరాటం చేయడం జరిగింది,అందుకని నిన్న 29వ తారీకు హైదరాబాద్ రామంతపూర్ లో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ విస్తరణలో భూక్యా రవి రాథోడ్ కి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్. నియమించడం జరిగింది,నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి బిడ్డల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని మీడియా మీడియా సమావేశంలో మాట్లాడడం జరిగింది, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 యాక్ట్, పీసా యాక్ట్ -1996,అటవీ హక్కుల చట్టం, అనేక చట్టాలను తుంగలో తొక్కి గిరిజనులను గిరిజనేతరులు ఇబ్బంది పెట్టాలని చూస్తే వారి పక్షాన సేవాలాల్ సేన ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ ,సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా నాయకులు రాము నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపుల లాలునాయక్ ,సుజాతనగర్ మండల అధ్యక్షులు ప్రసాద్ నాయక్, సీతారాం నాయక్,కేలోత్ విజేయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## జింకల బారినుండిపంట పొలాలను కాపాడండి అనే శీర్షికకుస్పందించిన అటవీ శాఖ అధికారి ఫర్వేజ్ అహ్మద్.

ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లా ఇటిక్యాల ఎర్రవల్లి మండలాల పరిధిలోని గ్రామాలైన చాగాపురం మరియుఒల్లూరుగ్రామాలశివారులోనిపంటపొలాలలో(వెంకన్న స్వామి గుడిదగ్గరపెద్దవాగువంపుసాలు) నందుజింకలు విడిది చేసుకొని రైతులు పంటపొలాలకువెళ్లిఇంటికివచ్చే,సమయంనసాయంత్రం,రాత్రిసమయాల లోజింకలుపంటపొలాలలోసంచరిస్తూ,పంటనుతినివాటిఆనందంతో పంటపొలాలనుతొక్కుకుంటూనష్టంనష్టంవాటిల్లుతుందని(రెండు)గ్రామాల రైతులవిజ్ఞప్తిమేరకు అటవీ శాఖ అధికారి పర్వేజ్,అహ్మద్,స్పందించిసమస్యను,పైఅధికారులదృష్టికి,తీసుకెళ్లిపరిష్కరి స్తాననిహామీఇచ్చినట్లు న్యూస్ టుడే కు తెలియజేశారు.



## తప్పుడు వ్యాఖ్యలను కండించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు  సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన  మల్లు భట్టివిక్రమార్క  మధిర పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ వ్యవస్థను సరి చేయడం కోసం దేశ విదేశాలలో నిర్మిస్తున్న ప్రెషర్ వ్యాక్యూమ్ టెక్నాలజీని 130 కోట్ల రూపాయలతో మధిర పట్టణంలో ఏర్పాటు చేస్తున్నారు రోడ్డు మధ్యలో నూతన టెక్నాలజీ ద్వారా పైపు సైజ్ వరకు కట్ చేసి పైపు వేసిన తరువాత పూడ్చి వేయడం జరుగుతుంది అభివృద్ధి పనులు జరుగుతూ ఉంటే వర్షాకాలం కనుక కొన్ని చోట్ల ప్రజలకు కొద్దిగా ఇబ్బంది కలగటం వాస్తవమే కానీ అభివృద్ధి అడ్డుకోవడం కోసం ప్రతిపక్షాలు కుట్ర బుని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అడ్డుకోవాలని దుష్ప్రచారం చూస్తున్నారు. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పనులు చేసినప్పుడు మధిరలోని రోడ్లు మొత్తం తవ్వి అస్తవ్యస్తం చేసినప్పుడు పట్టణ అభివృద్ధి ముఖ్యమని ఆనాడు కాంగ్రెస్ పార్టీ సంయమనం పాటించింది. కానీ నేడు ప్రతిపక్షాలు పట్టణ అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది అని భూతద్ధం లో పెట్టి చూపిస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతోనే మల్లు భట్టి విక్రమార్క నిన్న సంబంధిత ఇంజనీర్లను పంపించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్లు మొత్తం ఒకేసారి తవ్వకుండా విడతలవారీగా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు.  అభివృద్ధి జరుగుతుంటే ప్రజలకు కూడా కొద్దిపాటి ఇబ్బందులు కలగక తప్పదు. ఇకపై ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పైపు వేసిన వెంటనే గోతులను పూడ్చి వేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు, ప్రతిపక్ష పార్టీలు మధిర పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. మధిర పట్టణాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణరెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య  కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు  కర్నాటి రామారావు, పత్తి పరపు సంగయ్య, మువ్వ వెంకయ్య బాబు నిడమనూరు వంశీకృష్ణ, మైలవరపు చక్రి తుమ్మల శ్రీనివాసరావు మొదలవారు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభవంగా జగన్నాథ్ రథయాత్ర,

### - రథయాత్రలో పాల్గొన్న కంచర్ల కృష్ణమూర్తి,





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం జూన్ 30,తెల్లాపురంలో ఇస్కాన్ మరియు తెల్లాపూర్ నేబర్ హుడ్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమం హృషికేష్ , దామోదరం తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి  మాట్లాడుతూ ఆ జగన్నాధుని ఆశీస్సులు మన రాష్ట్రం మరియు దేశ  ప్రజలందరికీ ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ జగన్నాథుడి దయ ఎల్లప్పుడూ మనందరి మీద  ఉండాలని కోరుకున్నారు. తరువాత ఎమ్ఐజి కాలనీలోని రామాలయం టెంపుల్ లో హరే కృష్ణ హరే రామ్ ఫౌండర్ జగన్నాథ రథయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలి....

### జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలని  జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఆపై చదివి అర్ధాంతరంగా చదువు మానేసిన నిరుద్యోగ యువతుల కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ నిర్వహిస్తున్నామని, ఎన్టిపిసి జ్యోతి నగర్ లోని విక్టరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ నందు ఆరు నెలల పాటు కోర్సు ఉంటుందని, దీనికి శిక్షణ ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణార్ధులు తప్పకుండా ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నందు అడ్మిషన్ పొందాలని, అడ్మిషన్ పరీక్ష ఫీజు అభ్యర్థుల స్వయంగా చెల్లించాలని, ఆసక్తిగల అభ్యర్థులు జూలై 8లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు దరఖాస్తు సమర్పించాలని , జిల్లా వెబ్ సైట్ %జూవఽఝజూఖశ్రీశ్రీఙ్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% నందు దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంటుందనిజిల్లా సంక్షేమ అధికారి ఆప్ ప్రకటనలో పేర్కొన్నారు.


## ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు



ప్రజా గొంతుక జూన్ 30 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధిములకలపల్లి:సీతారామ ప్రాజెక్టు సాగు నీళ్ళను కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రాంతాలకు అందించాలనే డిమాండ్ తో కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నేతృత్వంలో తలపెట్టిన ఛలో పూసుగూడెం కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీస్ లు. ఈ కార్యక్రమానికి వెళ్తున్న అశ్వరావుపేట నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు ను అరెస్ట్ చేసి ములకలపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ. డెబ్బై శాంత పనులు బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే పూర్తి చేశాం అని మిగిలిన పనులు కూడా పూర్తి చేయడం చేతకాలేదు అని,పూర్తి చేయడం చేతకాకపోతే రాజీనామా చేయాలని,ప్రజలను గాలికి వదిలేసి దోచుకునే పనిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముగ్గురు మంత్రులు ఉన్న భద్రాద్రి జిల్లాకు అన్యాయం జరుగింది అని రైతుల తరుపున మాట్లాడితే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ సస్యశ్యామలంగా ఉంటే కాంగ్రెస్ పరిపాలనలో పొలాలు ఎండిపోతున్నాయి. అరెస్టులకు భయపడే పార్టీ కాదు అని ప్రజల తరుపున నిలబడి కొట్లాడి భద్రాద్రి జిల్లాకు నీళ్లు అందించే వరకు పోరాడుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను,కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నిక

### మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షులు టీ.యాదేశ్



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంమహేశ్వరం మండలం పెద్ద ఎత్తున తరలిరావాలని మండల్ అధ్యక్షులు యాదేశ్ పిలుపునిచ్చారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు గాను రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని వేద కన్వెన్షన్ హాల్లో రేపు ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే సమావేశానికి మహేశ్వరం మండలం లోని బూత్ అధ్యక్షులు, మండల పదధికారులు , మాజీ ప్రజా ప్రతినిధులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బీజేపీ కార్యకర్తలు  పెద్ద సంఖ్యలో వేద కన్వెన్షన్ హాల్ కి చేరుకొని ఈ యొక్క సమావేశంలో భాగస్వామ్యం కావాలని కోరుచున్నాము.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం01 జులై2025



## మున్సిపల్ కమీషనర్ ను మర్యాదపూర్వకంగా ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో కలిసిన ఆర్పీలు

ప్రజా గొంతుక న్యూస్,(జూన్ 30)సూర్యాపేట: ఇటీవల సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన సిహెచ్, హనుమంతరెడ్డిని సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో ఆర్పీ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వి ఎల్ ఆర్ నుంచి ఆర్పీలకు వేతనం 6వేల రూపాయలు వస్తున్నాయని చాలీచాలని వేతనాలతో ఆర్ పి లు జీవనాన్ని గడుపుతున్నారని పే స్కేలు 18 వేల రూపాయలు వేతనం పెంచాలని మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ శ్వేత, ఆర్పీలు కోల మంగా, మంత్రాల పద్మ, నూకల విజయ, పడిశాల నాగమణి, నారా రజిని, రహేన, పల్స విజయ, గోనె విజయమ్మ, తదితరులు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన టైపిస్టు మసూద్ ను ఘనంగా సన్మానించిన..

## జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో టైపిస్టు గా పని చేస్తున్న ఎం.డి మసూద్ సోమవారం 61 సంవత్సరాల వయస్సు నిండిన నేపథ్యంలో పదవి విరమణ పొందారని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ తెలిపారు.సోమవారం జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న టైపిస్టు మసూద్ కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ మాట్లాడుతూ,గత 29 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో ఎం.డి. మసూద్ తన సేవలను నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పోందుతున్నారని తెలిపారు. పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. 29 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకానికి ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రజలకు వివిధ దశలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పోందుతున్న ఎం.డి. మసూద్ మాట్లాడుతూ, టైపిస్ట్ గా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సేవలు అందించడంలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన టైపిస్టు ఎం.డి. మసూద్ కు పౌరసంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.పిఆర్.ఓ స్టాఫ్ , బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



## నరసింహారెడ్డి మృతదేహానికి నివాళు లర్పించిన పారిజాత నర్సింహారెడ్డి

నరసింహారెడ్డి మరణం పార్టీకి తీరని లోటు
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ మధుర నగర్ లో నివాసం ఉండే పేరు మల్ల నరసింహ రెడ్డి మృతి చెందారు అన్న వార్త తెలుసుకున్న వెంటనే మాజీ మేయర్ చిరిగింత పారిజాత నరసింహారెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## పుల్లా అజరయ్యకు ఉద్యోగవిరమణసన్మానోత్సవము

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర-చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల,కళాశాలలో ప్రధానోపాధ్యాయులుగా సేవలు అందించిన పుల్లా అజరయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు పుల్లా అజరయ్య లక్కారం ఆదర్శ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా అందించిన సేవలను కొనియాడారు. సమయపాలన పాటిస్తూ పాఠశాలను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన పుల్లా అజారయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని వారి శేష జీవితము ఆనందంగా గడపాలని అన్నారు.లక్కారం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు వారికి జ్ఞాపికను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, మోడల్ స్కూల్స్ యూనియన్ ప్రిన్సిపల్స్ ప్రెసిడెంట్ జి రాము, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్స్ యూనియన్ సెక్రటరీ కే స్లీవ రాజు,మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్ యూనియన్ ట్రెజరర్ సాయి ఈశ్వరి, పిఎమ్టిఏ ప్రెసిడెంట్ జగదీష్, లక్కారం మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సరస్వతి, నారాయణపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీపా జోషి, లక్కారం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, నల్గొండ జిల్లా దామరచర్ల మండలం ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## మహేశ్వరం నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి అలే కుమార్ పర్యటన

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు,పార్టీ బలోపేతానికి పలు గ్రామాలను క్లస్టర్లుగా విభజించి,ఆయా క్లస్టర్లకు ప్రత్యేక కమిటీలు నియమించడమైంది.ఈ మేరకు క్లస్టర్ కన్వీనర్ ఆలే కుమార్ నేతృత్వంలో కందుకూరు మండలంలోని ఆకుల మైలార గ్రామం మరియు మిరా?న్పేట్ గ్రామాలను ఈరోజు సందర్శించారు.గ్రామంలోని సీనియర్ నాయకులు,శాఖాధ్యక్షులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులతో కలిసి సమావేశమై పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు,సలహాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు:నరసింహ యాదవ్ మహేశ్వరం మండల సీనియర్ నాయకుడు,మన్నాన్పల్లి ఏ రాజేందర్,బాలకృష్ణ అమీర్పేట గ్రామ శాఖ అధ్యక్షుడు,ఆర్.రమేష్ పెండ్యాల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు,దుబ్బచర్ల గ్రామ నాయకులు పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం క్రియాశీల చర్చలకు వేదికగా నిలిచింది.






## పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సన్మానం

గండేడ్ జూన్ 30 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం ఎంపీడీవో కే దేవన్న సూపరిండెంట్ ప్రతాప్ రెడ్డి గార్ల ఉద్యోగ విరమణ సన్మాన మహెూత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఉద్యోగంలో విధులు నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు చేరడంలో కీలక పాత్ర పోషించారు. కార్యాలయాలకి వచ్చినటువంటి ప్రజాప్రతినిధులతో ప్రజలతో కలుపుగోలుగా ఉంటూ మండలంను అభివృద్ధి చేయడం జరిగింది. కార్యక్రమానికి జెడ్పి సీఈవో ముఖ్యఅతిథిగా విచ్చేసి వీళ్ళ సేవలను కొనియాడారు కార్యక్రమంలో సభాధ్యక్షులు నరేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ పిసిసి సభ్యులు నరసింహారావు స్థానిక మండల ఎంఈఓ జనార్ధన్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న వెన్న చెడు మాజీ సర్పంచ్ బోయిని గోపాల్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బోరు కృష్ణయ్య, దిగంబరావ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కోట్యానాయక్, టిక్య నాయక్, ఆంజనేయులు వెంకటేష్ మన్నెపు రెడ్డి కుందేటి కిష్టయ్య గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవ పూజలు

చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ కాలనీలో పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమం సోమవారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి ,చేవెళ్ల మాజీ జెడ్పీటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ,చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎంపీటీసీ గుండాల రాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి, భీమయ్య, నర్సింలు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ లు గంగి యాదయ్య, శ్రీనివాస్ యాదవ్,నాయకులు గుడుపల్లి పెంటారెడ్డి, దామోదర్ రెడ్డి, అంజిరెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రవీణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ


# మున్సిపల్ కమీషనర్ ను

మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్పీలు ప్రజా గొంతుక న్యూస్,(జూన్ 30)సూర్యాపేట:



ఇటీవల సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ గా నియమితులైన సిహెచ్, హనుమంతరెడ్డిని సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ ఛాంబర్ లో ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో ఆర్పీ లు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వి ఎల్ ఆర్ నుంచి ఆర్పీలకు వేతనం 6వేల రూపాయలు వస్తున్నాయని చాలీచాలని వేతనాలతో ఆర్ పి లు జీవనాన్ని గడుపుతున్నారని పే స్కేలు 18 వేల రూపాయలు వేతనం పెంచాలని మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ శ్వేత, ఆర్పీలు కోల మంగా, మంత్రాల పద్మ, నూకల విజయ, పడిశాల నాగమణి, నారా రజిని, రహేన, పల్స విజయ, గోనె విజయమ్మ, తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట వైద్య రంగంలోగణనీయమైన అభివృద్ధి

బీసీ రాయ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 30) సూర్యాపేట:



దేశంలో వైద్యుల కృషి ఫలితంగానే స్మాల్ ఫాక్స్ పోలియో డయేరియా వంటి వ్యాధులు నిర్మూల చేయడం జరిగిందని, కరోనా సమయంలో దాదాపుగా 1500 మంది వైద్యులు దేశంలో మృత్యువాత పడినారని, యాభై లక్షల మంది ప్రజలు మరణించారని, వైద్య రంగంలో సూర్యాపేట గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, బీసీ రాయ్ ని వైద్యులు స్ఫూర్తిగా తీసుకోవాలని ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. జూలై 1వ తేదిన డాక్టర్ బిసి రాయ్ జన్మదినం సందర్భంగా జరుపుకునే జాతీయ డాక్టర్స్ డే సంధర్భంగా సోమవారం సాయంత్రం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జాతీయ డాక్టర్ డే సందర్భంగా వైద్యులకు నర్సింగ్ సిబ్బందికి మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట నేడు వైద్యరంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఒకప్పుడు ఎక్స్ రె మాత్రమే ఉన్న సూర్యాపేట నేడు ఎంఆర్ఐ పరీక్షలు కూడా చేసే స్థాయికి ఎదిగిందని తెలిపారు. వైద్య రంగంలో ఘననీయమైన అభివృద్ధితో నేడు హైదరాబాదులో బైపాస్ సర్జరీ చేసే స్థాయికి వచ్చామని, రేపు సూర్యాపేటలో కూడా వైద్యులు బైపాస్ సర్జరి చేయగల స్థాయికి చేరుకుంటామని అన్నారు. ఏ డాక్టర్ కూడ ప్రజల ప్రాణాలు తీయాలని అనుకోరని, కానీ కొన్ని అనుకోని పరిస్థితులలో పేషెంట్లు మృతి చెందడం జరుగుతుందని కాబట్టి పేషెంట్ల బంధువులు వైద్యులతో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో తేలుకాటు, పాముకాటుకు మూఢనమ్మకాల పేరుతో పసరు మందును వాడుతున్నారని వీటిపై అవగాహన కల్పిస్తామని అన్నారు. నేడు సూర్యాపేటలో 200 మంది వైద్యులు వివిధ హాస్పిటల్ లో పనిచేస్తున్నారని అనేక ఆధునిక వైద్య పరీక్షలు అందుబాటులోకి వచ్చాయని ఆధునిక వైద్యం కూడా సూర్యాపేటలో అందుబాటులో వచ్చాయని తెలిపారు. కార్డియాలజీ ఆర్థోపెడిక్, ఎండోస్కోపి, వివిధ విభాగాలు సూర్యాపేటలో అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ప్రజలకు మరింత సేవలు అందించడానికి ఐఎంఏ నిరంతరం పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఆరోగ్య వంతమైన భారతదేశంగా, ఆరోగ్యవంతమైన తెలంగాణ గా, ఆరోగ్య వంతమైన సూర్యాపేటగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆనంద్ దాంగ్డే, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, తండు సంజీవ్ కుమార్ గౌడ్, డాక్టర్లు పాల్గొన్నారు. సూర్యాపేట ఐఎంఏ ట్రస్ట్ అధ్యక్షులుగా డాక్టర్ రామ్మూర్తి యాదవ్ ఎన్నికైన సందర్భంగా పలువురు డాక్టర్లు అభినందనలు తెలిపారు.

# శ్రీ అయ్యప్ప స్వామి సేవ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు చేయూత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జూన్ 30:




శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం ఖైరతాబాద్ ఆధ్వర్యంలో శ్రీ కొండ వెంకటేశ్వర్లు గురుస్వామి గోమారం వాస్తవ్యులు తన సొంత డబ్బులతో మెదక్ జిల్లా. శివంపేట మండలం,గ్రామాలలోని పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు లచ్చిరెడ్డి గూడెం ,బీసీ కాలనీ గోమారం ,సిపిఎస్ గోమారం ,ఎస్సీ కాలనీ గోమారం, శివాలయం నగర్ గోమారం, బిజిలిపూర్ , సికింద్లపూర్ , వెంక్య తాండ,బొజ్జ్య తాండ,దంతాన్ పల్లి పాఠశాలలకు బ్యాగులు,నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి..... తుమ్మల వీరారెడ్డి (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 30



దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవనంలో నిర్వహించిన సిపిఎం నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభ ఉపన్యాసం చేసి ఆయన మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా దారదత్వం చేస్తుందని అన్నారు. రైతులకు మన చట్టాలు తీసుకొచ్చి దొడ్డిదారి నఅమలు చేసే కుట్రలు చేస్తున్నారన్నారు. కార్మికులకు నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చి కార్మికుల జీవితాలను నడిరోడ్డుకు తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులు ఎనిమిది గంటల పని విధానానికి బదులుగా 12 గంటల పని విధానం అమలు చేయడానికి పూనుకుంటుందని దీనిని కార్మికులంతా వ్యతిరేకించాలని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని చూస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. రాష్ట్రాల్లో రేవంత్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలను కచ్చితంగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో, నిర్మాణంలో రాజకీయ జోక్యం నివారించి,లబ్ధిదారులకు ఇందులో చెల్లింపులు అవినీతి అక్రమంలో చోటు లేకుండా చూడాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులలో మతం మతతత్వం అనే క్లాసును, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి, పార్టీ నిర్మాణం,పని పద్ధతులు,శాఖల నిర్మాణం అనే క్లాస్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ పార్టీ సభ్యులకు క్లాస్ లను బోధించారు. క్లాసుల లో ప్రిన్సిపాల్ గా కొండేటి శ్రీను, మండల కార్యదర్శిలు అవుతా సైదయ్య, దైద శ్రీను, కందుకూరి కోటేష్, దుబ్బారాం చంద్రయ్య, జటావత్ రవి నాయక్, కత్తి లింగారెడ్డి, ఎస్ కే బషీర్, నల్లబోతు సోమయ్య, కొప్పు వెంకన్న, వేములకొండ పుల్లయ్య, మల్లికంటి చంద్రశేఖర్, కారంపూడి ధనమ్మ, కోరే రమేష్, యశోద, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక డంపు స్వాధీన పరుచుకున్న తహశీసిల్దార్ పర్వీన్ షేక్.


ప్రజా గొంతుక: (హత్నూర)



హత్నూర మండలం మంగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా కృత్రిమ ఇసుక డంపులను హత్నూర తహశీసిల్దార్ పర్వీన్ షేక్ రెవెన్యూ సిబ్బందితో కలిసి సోమవారం స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతులు లేకుండా కృత్రిమ ఇసుకను తయారు చేస్తున్నారని తెలిపారు. వారికి అనుకూలమైన స్థలంలో ఇసుకను అక్రమ డంపులు చేసి రాత్రికి రాత్రే తరలిస్తున్నారని స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఇసుక డంపులను గుర్తించి స్వాధీన పరుచుకున్నట్లు ఆమె తెలిపారు. స్వాధీన పరుచుకున్న ఇసుకను దాదాపుగా 6 టిప్పర్ల ఇసుకను మంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు నిమిత్తం గ్రామ కార్యదర్శి అందజేయడం జరిగింది సందర్భంగా ఆమె మాట్లాడుతూ. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. వారి వెంట రెవెన్యూ అధికారులు ఆర్ ఐ హరిబాబు, సిబ్బంది ఉన్నారు.

# ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,,ప్రతి పాఠశాలలో పది సూత్రాలు పాటించాలని వాటిలో 1) ప్రతి రోజు ఉపాధ్యులు మరియు విద్యార్థుల సంఖ్య ఆధారం గా ఫ్రస్. వేయాలి 2) హెడ్మాస్టర్ లు మరియు టీచర్స్ సెలవులు రీజనబుల్ గా ఉండాలి 3) ఎండిఎం ప్రతిరోజూ పర్యవేక్షించాలి,4)ప్రాథమిక పాఠశాలలో ఫ్లన్ నిర్వహించాలి 5) హైస్కూల్ లో లిప్ నిర్వహించాలి 6) ప్రతి నెల 25వ తేదీన స్టాఫ్ మీటింగ్ నిర్వహించాలి7) ఉడిస్ అప్డేట్ చేయాలి 8) పీటీమ్ లొ 60%తల్లి తండ్రులు అటెండ్ అయ్యేటట్టు చూడాలి 9) కాంప్లెక్స్ హెడ్మాస్టర్లంతా విధిగా క్లస్టర్ను పర్వేక్షించాలి 10) ఎఫ్ ఎల్ ఎన్ లో ఈసారి 85% టార్గెట్ రీచ్ కావాలి.ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యాలు తప్పనిసరిగా చేరుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, కనీసం 90 శాతం విద్యార్థులకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ అర్థం కావాలని అన్నారు. ప్రభుత్వ సర్కులర్ ప్రకారం పాఠశాలలో 10 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం లోనే లక్ష్యాలను నిర్దేశించుకోని వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావున మధ్యాహ్న భోజనం నాణ్యత లో పరిశుభ్రంగా ఉండేలా, వండే వంటలు క్వాలిటీ గా ఉండాలని, పాఠశాలలో పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పీఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం దర్గాలో ఘనంగా ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)



మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన హజ్రత్ సయ్యదిన హైదర్ అలీషా ఖాద్రి రహ్మత్ల్లా అలై దర్గాలో 2025 జూన్ 29 ఆదివారం రోజున ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాలు దర్గా సేవకుడు షేక్ హాజీ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా దర్గాకు గ్రామస్తులు,భక్తులు గ్రంథాలు,దట్టీలు, పుష్పాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామానికి చెందిన ముస్లిం పెద్దలు మహమ్మద్ అబ్దుల్ సత్తార్,మహమ్మద్ మాజీత్ ఖాన్,మహమ్మద్ అశ్వక్ ఖాద్రి పాల్గొన్నారు.గ్రామ యువత నుంచి సయ్యద్ షాబాజ్ అలీ,మహమ్మద్ రిజ్వాన్,మహమ్మద్ సోహెల్,మహమ్మద్ అనాస్ ఖాద్రి,మహమ్మద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం01 జులై2025



# కిరాతవారాహిదేవి నీ పూజించడం వల్ల ప్రత్యర్ధులపై విజయం శంఖం పూరిస్తుంది

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

కిరాత వారాహి దేవిని పూజించడం వలన ప్రత్యర్ధుల పై విజయ శంఖం పూరించి అండగా ఉంటుందని శ్రీ సంతోషిమాత దేవాలయం అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ శ్రీ సంతోషిమాత దేవాలయం లో ఆషాడ మాసంలో విశేషమైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు 5 వ రోజు కిరాత వారాహి దేవి గా పూజలు అందుకున్నది. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల ఉద్దేశించి మాట్లాడారు. కిరాత వారాహి దేవి ఉగ్ర రూపం వలన శత్రులను నాశనం చేసి భక్తులను రక్షిస్తుందని తెలిపారు.ఆమె ఆరాధన ప్రత్యర్థుల పై విజయం తెచ్చి సన్మార్గంలో అడ్డంకులను తొలగిస్తుందని నమ్మకం అని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మని కీర్తిస్తూ పాటలు పాడారు.భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారి దర్శించుకొని తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అద్యక్షులు నూక వెంకటేశ్వం గుప్తా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మ0డ్లపల్లి మురలీధర్, కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య,బజ్జూరి శ్రీనివాస్ దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం దేవాలయ క్లర్క్ దులుసోజు జలంధర్ భక్తులు బెలిదే అశోక లక్ష్మి,గజ్జి నీలిమ,సారగుండ్ల సరిత,మనసాని అరుణ,పోలా విజేత, తెడ్ల ఉమామహేశ్వరి, నంద్యాల స్వాతి, పందిరి వరలక్ష్మి,బాణాల ధనలక్ష్మి, గరినే స్వాతి,లకుమారపు పద్మజ, కొత్తా రమాదేవి, ఊటుకూరీ కవిత, గరినే పార్వతి,ప్రొద్దుటూరి విజయలక్ష్మి,పులిజాల సునీత, తెడ్ల పల్లవి,సంతోష్ కుమార్,అంజన్ సాయి, షణ్ముఖ,యాకయ్య,తెల్ల ప్రియాంక ,సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణఉద్యమకారుల ఫోరం శాంతి దీక్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శాంతి దీక్ష చేపట్టింది.సోమవారం పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఫోరం నాయకులు,పలువురు ఉద్యమకారులు,మహిళా ఉద్యమకారులు ఈ దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసంఖ్యాక త్యాగాలు చేశారని,ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న వారికి అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పలు హామీలు ఇచ్చిందని ఫోరం నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని,వారి సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు.కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను పూర్తిగా విస్మరించారని,ఇది ఉద్యమకారుల త్యాగాలను అవమానించడమే అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యమకారులకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న హామీలను వెంటనే అమలు చేయాలని,లేనిపక్షంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ శాంతి దీక్షకు పెద్దపల్లితో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యమకారులు,మహిళా ఉద్యమకారులు తరలివచ్చి మద్దతు తెలిపారు.తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.ఈ శాంతి దీక్షలో ఫోరం నాయకులు మంద భాస్కర్,సదయ్య,అబ్దుల్ మన్నన్, అబ్దుల్ మోబిన్ తో పాటు పలువురు ఉద్యమకారులు,మహిళా ఉద్యమకారులు పాల్గొన్నారు.



# వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక...

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజ గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి , వైద్య కళాశాలను వైద్య సంచాలకులు శివరాం ప్రసాద్, టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తో కలిసి హాస్పిటల్ మరియు వైద్య కళాశాలను పరిశీలించి అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య కళాశాల, టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల , ఫ్యాకల్టీ వివరాల పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని అన్నారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ కమిటీ సభ్యులు, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చైనా ఇంజన్లతో రైతులకు ఎంతో మేలు.. మెకానిక్ దూరిశెట్టి లక్ష్మణ్ బాబు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రానికి చెందిన మెకానిక్ దురిశెట్టి లక్ష్మణ్ బాబు సోమవారం ప్రజా గొంతుక ప్రతినిధితో మాట్లాడుతూ,, గత 12 సంవత్సరాల నుండి ఆయిల్ ఇంజన్లు, చైనా ఇంజన్లు రిపేర్లు చేస్తూ రైతులకు అందుబాటులో ఉండి రిపేర్లు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని అన్నారు. ఆధునిక యుగంలో వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి కానీ కరెంటు లేని సమయంలో చైనా ఉష, సిడి, ఇంజన్లతో రైతులు వ్యవసాయం చేస్తున్నారు చైనా ఇంజన్లు 1లీటర్ డీజిల్ తో గంటన్నర నడుస్తుందని లైట్ వెయిట్ ఇంజనులతో రైతులకు తక్కువ ధరలకే లభిస్తుందని అన్నారు కేవలం 23 వేలకే నీళ్ల పైపులతో సహా మార్కెట్లో లభిస్తుందని అన్నారు, మండలంలోని దాదాపు 60 ఇంజన్లు ఉన్నాయని పేర్కొన్నారు. చైనా ఇంజన్లతో గుంటు క, కలుపు తీసేయడానికి తక్కువ ఖర్చుతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, కరెంటు మోటార్లు ఎక్కువ అవ్వడంతో చైనా ఇంజన్లు తగ్గి ఉపాధి తగ్గిపోయిందని అన్నారు, చైనా ఇంజన్లు ఎక్కడ ఉన్న అక్కడికి వెళ్లి రిపేరు చేసి వస్తానని మండలంలోని చైనా ఇంజన్లు ఉన్న రైతులందరూ, నా ఫోన్ నెంబర్ 9390954674 సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో తన కుటుంబాన్ని పోషించడం కష్టతరంగా ఉందని ప్రభుత్వం నుండి ఏదైనా సంక్షేమ పథకం వర్తింప చేయాలని వేడుకున్నారు.

# ఎంపీని పరామర్శించిన బిజెపి నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 30:మెదక్ జిల్లా పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు ను సోమవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పరామర్శించారు.కాలికి శాస్త్ర చికిత్స చేయించుకున్న ఆస్పత్రిలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సిద్ధరాములు, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు శేఖర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, శివంపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేవైఎం నాయకులు వాల్దాస్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.